జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 14 సంచిక 352 విశాఖపట్నం | సోమవారం 06 సెప్టెంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00


# సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు జగన్ నివాళి



అమరావతి,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. సీఎం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్ పాల్గొన్నారు."చదువే తరగని ఆస్తి.. గురువే రూపశిల్పి.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులందరికీ టీచర్ డే శుభాకాంక్షలు" అంటూ సీఎం వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.



## విజయవాడలో ఘనంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయం ప్రారంభోత్సవం





విజయవాడ (ప్రజా పాలన ప్రతినిధి) :బహుజనులకు రాజ్యాధికారమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపడుతున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తన కార్యాలయాన్ని రాజధాని విజయవాడ నగరంలో గవర్నర్ పేట శేషాద్రి శాస్త్రి వీధిలో శారదా టవర్స్ నందు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్ర ప్రదేశ్ శాఖను ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ బీసీ నాయకులు దాసరి కేశవులు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడై ఈ సంస్థ అత్యున్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటూ తనకు గల కార్యాలయాన్ని అద్దె లేకుండా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయం కొరకు ఇవ్వడం తో ఆదివారం ఆ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యాలయం మొదటి గదిని నగర మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించగా,రెండవ గదిని జవ్వాది కుర్మా చార్యులు ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ కే శివ భాగ్య రావు బహుజన, సీడబ్ల్యూసీ మెంబర్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ గూడూరు సీతామహాలక్ష్మి , బాయన శేఖర్ బాబు ప్రధాన కార్యదర్శి, బిసి ఐక్య వేదిక , జోగి నాగేశ్వరరావు సీనియర్ కార్యదర్శి బి సి ఐక్యవేదిక, బి ఎన్ సత్యనారాయణ జాతీయ ప్రధాన కార్యదర్శి దక్షిణ మధ్య రైల్వే ఓబిసి సంఘం, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కొరకు అందరూ కలిసి అవగాహనతో ఐక్యత సాధించగలిగితే త్వరలోనే రాజ్యాధికారం పొందుతామని విచ్చేసిన ప్రతి ఒక్కరూ నొక్కి వక్కాణించారు.

## జగన్‌కు చంద్రబాబు లేఖ



అమరావతి,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: సీఎం జగన్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. జీవో నెం.217ను తక్షణమే రద్దు చేయాలని, మత్స్యకారుల న్యాయబద్ధమైన హక్కులను కాపాడాలని లేఖలో డిమాండ్ చేశారు. జీవో 217 అమలైతే మత్స్యకార సొసైటీలు నిర్వీర్యం అవుతాయని, సొసైటీల చేతుల్లో ఉండాల్సిన వనరుల్ని వ్యక్తుల చేతుల్లో పెట్టడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులతో మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోతారని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో హేచరీల ద్వారా ఉచితంగా చేప పిల్లలు, ఇతర సబ్సిడీలు అందేవని, గతంలో మత్స్యకారులకు సబ్సిడీతో వలలు, పడవలు అందించామని తెలిపారు. రెండేళ్లుగా మత్స్యకారులకు సబ్సిడీ పథకాలు దూరం చేశారని దుయ్యబట్టారు. అనాదిగా కుల వృత్తులపై ఆధారపడినవారి ఎదుగుదల దెబ్బతిందన్నారు. రెండేళ్లుగా బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకమైందని పేర్కొన్నారు. రెండేళ్లలో కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా రూపాయి రుణం ఇవ్వలేదని తప్పుబట్టారు. బలహీన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## గురుశిష్యుల బంధం విడదీయరానిది: మంత్రి ఆదిమూలపు



అమరావతి: టీచర్స్ డే సందర్భంగా జూమ్ మీటింగ్‌లో మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా దృష్ట్యా ఈ ఏడాది టీచర్స్ డే వేడుకలు నిర్వహించలేకపోతున్నామని చెప్పారు. గురుశిష్యుల బంధం విడదీయరానిదని పేర్కొన్నారు. ఆన్‌లైన్ కన్నా ప్రత్యక్ష తరగతులే వారిలో బంధాన్ని పెంపొందిస్తోందన్నారు. కొవిడ్ నిబంధనలతో ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కరోనాతో మరణించిన టీచర్లకు సంతాపం తెలుపుతున్నామని ఆదిమూలపు సురేష్ తెలిపారు.

## కేరళలో నిఫా వైరస్ కలకలం..

### ఆ రాష్ట్రానికి చేరిన కేంద్ర బృందం..!



తిరువనంతపురం,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: కేరళలో ఓ వైపు కరోనా వైరస్ ఉక్కిరిబిక్కిరి చేస్తుండగానే నిఫా వైరస్ కలకలం సృష్టిస్తున్నది. ఆ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిఫా వైరస్ కేసులు వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. తాజాగా ఓ 12 ఏండ్ల బాలుడు నిఫా వైరస్ సోకి ప్రాణాలు కోల్పోయాడు. దాంతో రాష్ట్ర ఆరోగ్యశాక అప్రమత్తమైంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేరళలో నిఫా వైరస్ విస్తృతిపై దృష్టి సారించింది. ఈ మేరకు కేంద్రం నుంచి నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ) బృందాన్ని రాష్ట్రానికి పంపింది. ఆ బృందం నిఫా వైరస్ విషయంలో రాష్ట్ర ఆరోగ్యశాఖకు అవసరమైన సాయం అందించనుంది.ఈ నిఫా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సంక్రమిస్తుంది. ముఖ్యంగా గబ్బిలాల నుంచి ఈ వైరస్ వ్యాప్తి చెందుతుంది. సాధారణంగా ఇది పందులు, కుక్కలు, గుర్రాలు ఇతర జంతువులకు కూడా సోకుతుంది. మనుషులకు సోకినప్పుడు వైరస్ లోడ్ ఎక్కువైతే మరణం సంభవిస్తుంది. 2018లో కేరళలోని కోజికోడ్, మలప్పురం జిల్లాల్లో కూడా ఈ నిఫా వైరస్ కేసులు బయటపడ్డాయి. అప్పట్లో పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. (మిగతా 2లో..)



## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం!

హైదరాబాద్,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: బంగాళా ఖాతంలో నేడు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తా జిల్లాలకు భారీ వర్ష పడనున్నట్లు సూచించింది. వైస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. తెలంగాణకు మరో ఐదురోజుల పాటు భారీ వర్షం కురువనున్నట్లు తెలిపింది.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన: విజయసాయిరెడ్డి



విశాఖపట్నం,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జీవీఎంసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. విశాఖలో వెయ్యి పార్కులను, 216 చెరువులను అభివృద్ధి చేస్తామన్నారు. 794 మురికివాడలను అభివృద్ధి చేసి ఇళ్ల పట్టాలు ఇస్తామని విజయసాయిరెడ్డి వెల్లడించారు.

## ఒడిశా పోలీసుల అత్యుత్సాహం



మందస,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఒడిశా అధికారులు, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఏ మాత్రం సంబంధంలేని అంగన్‌వాడీ కార్యకర్త భర్తను అరెస్టు చేశారు. అతన్ని విడుదల చేయాలని ఆంధ్రాలోని గిరిజన సంఘాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సరిహద్దు పంచాయతీల సర్పంచ్‌లు, ప్రజాసంఘాలు అధికారులను ఆశ్రయించారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని సాబకోట పంచాయతీ మాణిక్యపట్నం అంగన్‌వాడీ కేంద్రం వివాదం ముదురుతోంది. ఆంధ్రా భూభాగంలో నిర్మించిన కేంద్రాన్ని తొలగించాలని ఒడిశా అధికారులు ఇప్పటి వరకూ బెదిరిస్తూ వచ్చారు. తాజాగా అరెస్టుల పర్వానికి తెరతీశారు. మాణిక్యపట్నం అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి భర్త గురునాథం సాబకోట సచివాలయం వద్ద ఉండగా, ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా గారబంద పోలీసులు శనివారం బలవంతంగా తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న మందస, సాబకోట, చీపి సర్పంచ్‌లు చెరుకుపల్లి యల్లమ్మలక్ష్మణమూర్తి, సవర సంధ్యారాము, సవర లక్ష్మీప్రియచిరంజీవి, మాజీ సర్పంచ్ మద్దిల రామారావు, గిరిజన నాయకులు ధర్మారావు, సవర నీలకంఠం, సవర ప్రధాన, సవర బాలయ్య, గురునాథ్, సీఐటీయు నాయకుడు ఆర్.దిలీప్‌కుమార్ తహసీల్దార్ బడే పాపారావు, ఎస్ఐ కోట వెంకటేశ్‌లకు కలిసి వినతిపత్రాలను అందజేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన గురునాథాన్ని విడిపించాలని, ఒడిశా అధికారులు, పోలీసుల వేధింపుల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తను రక్షించాలని విన్నవించారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న మాణిక్యపట్నం, చీపి పంచాయతీలోని కొండమేర భూసమస్యలను పరిష్కరించాలని కోరారు. సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి అక్రమ అరెస్టు, భూసమస్యలను ఫోన్ ద్వారా వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి, ఒడిశా జిల్లా అధికారులతో మాట్లాడినట్టు సమాచారం. కాగా అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేశ్ మాణిక్యపట్నం వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు.










# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



విజయవాడ (ప్రజా పాలన ప్రతినిధి): రాజ్యాధికార సాధనకై పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నేషనల్ కన్వీనర్ కె ఎస్ భాగ్య రావు ఐ ఆర్ ఎస్, వి ఆర్ ఎస్ మరియు ఏపీ స్టేట్ కన్వీనర్ మెంబెర్ గూడూరు సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వర్కింగ్ కన్వీనర్ నమ్మి అప్పారావు సభాధ్యక్షులుగా వ్యవహరించగా,పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆరు ఆశయాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని, మీడియా మరియు న్యాయవాద వృత్తిలో ఉన్నవారు కలిసి పని చేస్తే మన మీడియా ద్వారా బహుజన సమస్యలను చాకచక్యంగా వీలైనంత త్వరగా పరిష్కరించవచ్చని, అంబేద్కర్ రాజ్యాధికార సమితికి అంబేద్కర్ మాస్టర్ కీ టీవీ ఒకవైపు స్నేహ టీవీ ఒకవైపు ప్రజాపాలన దినపత్రిక ఒకవైపు కలసికట్టుగా సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ మన మీడియా వ్యవస్థను ఉపయోగించుకొని బహుజన సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పట్టణంలో అద్దె లేకుండా కార్యాలయాన్ని ఇచ్చిన దాత దాసరి కేశవులు మాట్లాడుతూ నేషనల్ కన్వీనర్ శివ భాగ్య రావు తన



ఐఆర్ఎస్ పదవిని తృణప్రాయంగా బహుజనుల కోసం బహుజనుల



రాజ్యాధికారం కోసం త్యాగం చేయడం వెలకట్టలేనిది అని కొనియాడారు. విచ్చేసిన ప్రతి ఒక్కరూ పూలే అంబేద్కర్ రాజ్యాధికార కమిటీ భవిష్యత్తులో చేసే ప్రతి కార్యక్రమంలో తమ తమ సహాయ సహకారాలు తప్పకుండా అందించాలని, అట్టడుగు వర్గాలు అయినా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర కులాలు రాజ్యాధికారం దిశగా జరిపే కార్యక్రమాలలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ముందు ఉండాలి అని ప్రతి ఒక్క బహుజనుడు ప్రతీ కార్యక్రమంలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.

# గురుపూజస్య మహోత్సవం



విజయవాడ, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ రైల్వే ఇన్స్టిట్యూట్ లో కుంగ్ ఫు కరాటే మాస్టర్లు గురుపూజ సంబరాన్ని వై ఎం కే అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ సంస్థ నిర్వహించింది.ఐ ఎం కే అకాడమీ సంస్థ మరియు గ్రాండ్ మాస్టర్స్ సంస్థ మాస్టర్లును సత్కరించడం జరగిది .మాస్టర్ రూఫస్ గల్లా మాట్లాడుతూ ఐక్యత అంటే ఇదే కాదు ఐక్యత అనే పదానికి అర్థం వంటి కార్యక్రమం ఈ గురుపూజ నాడే అందరూ ఒకచోట ఏర్పడి కొత్త తరాన్ని ప్రోత్సహించాలని అన్నారు..

ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేసిన వారువై ఎం కె అకాడమీ గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ రావు గారు శ్రీ యు బ్రహ్మానందం గారు మరియు దుర్గారావు గారు మరియు ఎస్ ఎం కమల్ భాషా గారు న్యూ కిక్ బాక్సింగ్ సంస్థ ప్రెసిడెంట్ రాజు గారు మరియు కిక్ బాక్సింగ్ పెద్దలు ప్రేమ రాజు గారు విశాఖపట్నం విజయవాడకు చెందిన మాస్టర్లు పాల్గొన్నారు.

## నకిలీ గిరిజనులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



విజయవాడ, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి మాట్లాడుతూ విజయవాడ వెస్ట్ లో ఉన్న వైసీపీ నాయకులకు ,అలాగే రాష్ట్ర గిరిజన మంత్రులకు ,గిరిజన ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి తెలియజేయుట ఏమనగా ఒక్క స్టేట్ డైరెక్టర్ గిరిజనుల లో హెూదా కల్పించేటప్పుడు ఆ వ్యక్తి గిరిజన కులానికి చెందిన వ్యక్తి అవునా కదా సూసుకొనే బాధ్యత ఈ ప్రభుత్వం లో భగాస్వామ్యాలు అయిన ప్రతి ఒక్కరికిబాధ్యతఉంది, అలాగే ప్రతి ఒక్క రూ బాధ్యత వహించాలని గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్ చేస్తుంది

నిన్న విడుదల చేసిన 480 మంది స్టేట్ డైరెక్టర్స్ లో 13 మంది గిరిజనులకు అవకాశం కల్పించారు అందులోనూ 9 మంది గిరిజన మహిళలకు 3 మంది పురుషులకు ఇవ్వటం జరిగింది 480 మంది డైరెక్టర్స్ లో 13 మంది గిరిజనులను ఎంపిక చేయటం చిగ్గుచేటు ఇకనైనా ఈ నయా వంచిక వైసీపీ ప్రభుత్వం చేసే కుట్రలను గుర్తించండి ఈ ప్రభుత్వం గిరిజనులను మోసం చేస్తుంది గిరిజనులను అడ్డం పెట్టుకొని ఓట్లు వెయుంచుకొనిఅధికారం లోకి వచ్చి మనల్ని మోసం చేసింది ,అధికారం లోకి వచ్చినప్పటినుంది ఈ రోజు వరకు నకిలీ గిరిజనులు ను అందళం ఎక్కించటం అలవాటుగా మార్చుకుంది ఆ అలవాటు పరంగా భాగం లో 13 మంది గిరిజన డైరెక్టర్స్ లో 3 పురుషులకు అవకాశం కల్పించారు అందులో విజయవాడ వెస్ట్ లో మద్దెల రామకృష్ణ అనే వ్యక్తి నకిలీ గిరిజనుడు అతని కులం పరికి మొగ్గల ,%దీజ% కి చెందిన వ్యక్తి అతనికి గిరిజన డైరెక్టర్స్ లో అవకాశం ఎలా కల్పిస్తారు అని గిరిజన సంఘాల జేఏసీ ప్రశింస్తుంది ఈ విషయం పై గిరిజన శాఖ కు సంబంధించిన మంత్రులను అధికారులను కలిసి తప్పును సరిదిద్దుకోవలని డిమాండ్ చేస్తాము అలాగే %బూ% కమిషన్ చైర్మన్ దృష్టి లో కూడా పెడుతము ఒక్క నకిలీ ని తొలగించి అర్హులైన గిరిజనులకు అవకాశం కల్పించాని కోరుతము ఈ నకిలీ గిరిజనుడు మద్దెల రామకృష్ణ కి పూర్తి బాధ్యతలు ఆప్పుడే అప్పగించవద్దు అని గిరిజన అధికారులు లను డిమాండ్ చేస్తున్నాము అతను నకిలిన ,ఒరిజినల్ నా తేలేదక పూర్తి బాధ్యతలు అప్పగించారదని డిమాండ్ చేస్తున్నాము.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి వైవీ అడుగులు..?



రాజమండ్రి, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి:టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి రూట్ మార్చారు. మొదటి విడతలో ఓన్లీ తిరుమల మీదే దృష్టి పెట్టిన వైవీ రెండోదఫా ప్రత్యక్ష రాజకీయాల మీద ఫోకస్ పెట్టారు. రాజ్యసభకో లేక ఎమ్మెల్సీ అయ్యి రాష్ట్ర కేబినెట్‌లోకి వద్దాం అనుకున్న వైవీని.. మళ్లీ టీటీడీకే పంపారు సీఎం జగన్. దీంతో.. అటు స్వామి కార్యం.. ఇటు స్వకార్యం అన్నట్టు రెంటినీ నడపాలని డిసైడ్ అయ్యారట వైవీ. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీటీడీ ఛైర్మన్‌గా వైవీని నియమించారు. రెడ్డి సామాజికవర్గమే అయినా.. ఆయన ఆచార వ్యవహారాలు, దైవభక్తి విషయంలో జంధ్యం వేసుకొని బ్రాహ్మణుడిలా ఉంటాయని చెబుతారు. టీటీడీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొత్తలో వైవీకి క్రిస్టియన్ ముద్ర వేయడానికి చూశాయి విపక్షాలు. ఆ సమయంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ స్వయంగా ప్రెస్‌మీట్ పెట్టి.. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను, భక్తి, ఆచారాలు పాటించడంలో వైవీ తనను మించిన బ్రాహ్మణుడిగా కొనియాడారు. చిన్నప్పటి నుంచి వైవీని దగ్గర నుంచి చూడటం వల్లే సీఎం జగన్.. ఆయనకు టీటీడీ ఛైర్మన్ పదవి కట్టబెట్టారని అనుకున్నారు. మొదటి టర్మ్ పదవీకాలం పూర్తయినా.. తిరిగి రెండోసారి అదే పదవిలో ఆయన్ని కూర్చోబెట్టారని అభిప్రాయపడుతున్నారు పార్టీ నేతలు. టీటీడీ ఛైర్మన్‌గా మొదటి టర్మ్‌లో ఎక్కువగా తిరుమల శ్రీవారి సేవలోనే తన్మయం చెందారు వైవీ. ఆ సమయంలోనూ ఉభయగోదావరి జిల్లాల వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్నప్పటికీ చుట్టం చూపుగా వచ్చి వెళ్లేవారు. టీటీడీ ఛైర్మన్‌గా రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని చూశారు. అధిష్ఠానం మాత్రం టీటీడీ ఛైర్మన్‌గా రెండోసారీ ఆయనకే ఇచ్చింది. దీంతో అయిష్టంగానే మళ్లీ టీటీడీ ఛైర్మన్ పదవి చేపట్టారాయన. నామినేటెడ్ పదవిలో ఉంటే ప్రత్యక్ష రాజకీయాలకు దూరం అయిపోతామని అనుకున్నారో ఏమో.. సుబ్బారెడ్డి రూటు మార్చారు. ఇప్పుడు టీటీడీతోపాటు.. పార్టీ ఇంఛార్జ్‌గా ఉభయ గోదావరి జిల్లాలపై ఫోకస్ పెట్టారు. ఈ మధ్య తరచూ గోదావరి జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. ఏ చిన్న కార్యక్రమం ఉన్నా వచ్చి పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. ఇటీవల కరోనాతో చనిపోయిన నేతల ఇంటికి వెళ్లి మరీ పరామర్శించారు. కొత్తగా కార్పొరేషన్ ఛైర్మన్‌లు అయిన వారి ప్రమాణస్వీకారోత్సవాలకు హాజరయ్యారు వైవీ. ఉభయగోదావరి జిల్లాల్లోని రాజమండ్రి, ఉండి నియోజకవర్గాలతోపాటు పలు ప్రాంతాల్లో వైసీపీలో నెలకొన్న వర్గ విభేదాలను పరిష్కరిస్తూ అందరినీ ఏకతాటిపైకి తెస్తున్నారు వైవీ. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి, ఆ పీఠంపై వైసీపీ కార్పొరేటర్‌ను కూర్చోబెట్టాలని చూస్తున్నారు. రానున్న రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని కైవశం చేసుకుని టీడీపీ కంచుకోటలో వైసీపీ జెండా ఎగరేయడానికి నేతలతో వ్యూహ రచన చేస్తున్నారు. రాజమండ్రిలోని వైసీపీ నేతలతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి సమన్వయంతో నడిపిస్తున్నారు వైవీ. ఈ విధంగా సుబ్బారెడ్డి పార్టీపై ఫోకస్ పెట్టడంతో కొందరు నేతలు పార్టీలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పుకొనే అవకాశం కలుగుతోందని సంబర పడుతున్నారట. అందుకే వైవీ సుబ్బారెడ్డి స్వామి కార్యంతోపాటు.. స్వకార్యంలోనూ బిజీ అయ్యారని చెవులు కొరుక్కుంటున్నాయి పార్టీ వర్గాలు.

# ఘనంగా గురుపూజోత్సవం




అనంతపురం, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: లయన్స్ క్లబ్ – అనంతపురం ఎలైట్ ఆధ్వర్యంలో – గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు ఇంజినీర్ సత్యనారాయణ మాట్లాడుతూ జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు గురువు, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అక్షరాలుదిద్దించిన గురువుకే పెద్దపీట మన సనాతన భారతీయ సంస్కృతి వేసింది గురువును సాక్షాత్తూ దేవుడితో సమానంగా పూజించింది.. పూజిస్తోంది. నేటి బాలలే.. రేపటి పౌరులు. ఆ పౌరులను బాధ్యతాయుత వ్యక్తులుగా.. బంగారు భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా.. ప్రగతి రథ సారథులుగా నిలిపేవారే.. ఉపాధ్యాయులు అని విశ్రామ ఆచార్యులు ఏ .వి రమణ అన్నారు . అందుకే శతాబ్దాల నాటి గురుకులాలైనా.. ఆన్‌లైన్ పాఠాల సంస్కృతి పెరుగుతున్న నేటి ఆధునిక యుగంలోనైనా.. బోధన ఒక పవిత్రమైన వృత్తిగా భాసిల్లుతోందన్నారు. ముఖ్య అతిథి ప్రొ శశిధర్ మాట్లాడుతూ సమకాలీన సమాజంలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనది, గురువులు మానవ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా సురేష్ బాబు మాట్లాడుతూ ఒకప్పుడు టీచింగ్ అండ్ లార్నింగ్ నాణేనికి రెండు ముఖాలుగా ఉండేవి ఇప్పుడు టీచింగ్ అండ్ అర్నింగ్ గా మారిందని వాపోయారు. సమాజ అభివృద్ధికి అధ్యాపకులు పునరంకితం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నవ్యంధ్ర టీచర్ యూనియన్ రాష్ట్ర నాయకులు కరణం హరికృష్ణ , యూ టి ఎఫ్ నాయకులు రమణయ్య, ఉపాధ్యాయులు చంద్ర కళ, డా కే ఎఫ్ భారతి, డా జి మమత, సి పోతులయ్య, క్లబ్ కార్యదర్శి వైష్ణవ శ్రీనాథ్ కోశాధికారి బి. ప్రసాద్, పృథ్వి, నాగేశ్వర రెడ్డి , సునంద రెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. దాదాపు ఇరవై మంది అధ్యాపకులను సన్మానించారు.

# విజిలెన్స్ విచారణ వేగం



విశాఖపట్టణం, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: అన్యాక్రాంతం అయిన సింహాచలం భూములపై ప్రభుత్వం దూకుడు పెంచింది. బాధ్యులైన సూత్రధారులు, పాత్రధారుల లెక్కలు బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణ వేగవంతం అయ్యింది. 2016-2017లో దేవస్థానం ఆస్తుల జాబితా నుంచి 862 ఎకరాలు తొలగించినట్లు దేవాదాయశాఖ త్రిసభ్య కమిటీ గుర్తించి నివేదిక ఇచ్చింది. ఈ రిపోర్ట్ ఆధారంగా ప్రాప ర్టీ రిజిస్టర్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన భూముల విలువ బహిరంగ మార్కెట్లో 10వేల కోట్ల రూపాయలనేది ఓ వాదన. దీంతో దేవుడి సొమ్మును కొల్లగొట్టిన వా రిని ఆధారాలతో సహా పట్టించాలనే పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగానే 862ఎకరాల భూములను నిషేధిత జాబితాలో చేర్చింది. దీంతో క్రయ విక్రయాలు జరిపే వీలు లేదు. ఇప్పటికే ఈ భూములు చేతులు మారిపోగా?చాలా అపార్ట్ మెంట్లు, భవనాలు, లే అవుట్లు పుట్టుకొచ్చాయి. బీఆర్టీఎస్‌కు ఆను కుని సింహాచలం, వేపగుంట ప్రాంతాల్లో కొత్తకొత్త అపార్ట్ మెంట్లు నిర్మాణం కాగా? వీటిలో చాలా భాగం దేవస్థానం భూముల వివాదంలో ఉన్నాయి. ఇక్కడ అమ్మకాలు, కొనుగోళ్లు చేసేప్పుడు జాగ్రత్త లు పాటించకపోతే ఇబ్బందులు తప్పవంటున్నారు అధికారులు. సింహచలం దేవస్థానానికి చెందిన భూములు ప్రాపర్టీ రిజిస్టర్ నుంచి తొలగించారనేది నిర్ధారణ అయింది. అయితే వీటిని ఎందుకు, ఎవరికి కేటాయించారనేది లెక్క తేలాల్సి ఉంది. అదే సమయంలో అధికార పరిధిని దాటి అప్పటి ఈవో రామ చంద్ర మోహన్, అసిస్టెంట్ కమిషనర్ సుజాత పనిచేశారని తేలడంతో వేటు వేసింది ప్రభుత్వం. విజిలెన్స్ విచారణలో మరింత మంది బండారం బయటపడే అవకాశం ఉంది. ఇదే సమయంలో 862 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చడం అక్రమార్కులకు కునుకు లేకుండా చేస్తోంది.

# కేరళలో నిఫా వైరస్ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా ఇప్పుడు మరోసారి నిఫా వైరస్ కలకలం సృష్టించడం, ఓ బాలుడు మృతి చెందడం మళ్లీ ఆందోళన రేకెత్తిస్తున్నది. నిఫా వైరస్ బారినపడి ఈ తెల్లవారుజామున 5 గంటలకు కోజికోడ్‌లో 12 ఏండ్ల బాలుడు మృతి చెందాడు. రెండు రోజుల క్రితం ఆ బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. అయితే అతనిలో నిఫా వైరస్ లక్షణాలు కనిపించడంతో రక్త నమూనాలను సేకరించి పుణెలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. అక్కడ నిఫా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దాంతో ఆ బాలుడిని మొదట ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడి నుంచి కోజికోడ్‌లోని మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ నిఫా కలకలంపై కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జి స్పందించారు. పరిస్థితి అదుపులోనే ఉన్నదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి అనుసరించాల్సిన జాగ్రత్తలపై కేంద్రం మార్గదర్శకాలు విడుదల చేసింది. బాధిత బాలుడి కుటుంబం, గ్రామం, చుట్టుపక్కల ప్రాంతాల్లో నిఫా ఆనవాళ్లు ఉన్నాయేమో తెలుసుకోవాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖకు సూచించింది. బాధిత బాలుడితో గత 12 రోజుల్లో కాంటాక్ట్ అయినవారిని గుర్తించాలని, ఆ కాంటాక్ట్స్‌ను క్వారెంటైన్‌లో ఉంచాలని ఆదేశించింది.

## రైతులకు మద్దతు ప్రకటించిన వరుణ్ గాంధీ

న్యూఢిల్లీ: కేంద్రం తీసుకువచ్చిన సాగు చట్టాలను వ్యతిరేకంగా ఆందోళలను సాగిస్తున్న రైతులకు బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ ఆదివారంనాడు మద్దతు ప్రకటించారు. రైతుల బాధలను కేంద్రం అర్థం చేసుకోవాలని అన్నారు. కిసాన్ పంచాయత్‌లను ఆయన సమర్ధించారు. రైతులతో సంప్రదింపుల ప్రక్రియను కేంద్రం తిరిగి జరపాలని సూచించారు. ఫిలిబిత్ నియోజకవర్గానికి వరుణ్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు."లక్షలాది మంది రైతులు ముజఫర్‌నగర్‌లో నిరసనలకు ఇవాళ సమావేశమయ్యారు. రైతులు మన సొంత మనుషులు. గౌరవప్రదంగా వారితో తిరిగి సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉంది. వారి బాధను అర్థం చేసుకోండి.

# ఏకాలవ్య ఎరుకల సంఘం ఆధ్వర్యంలో అంకళమ్మకు బోనాలు

## కుంకుమ బండిని ప్రారంభించిన వైసీపీ నేత చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి




కారంపూడి, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: శ్రావణమాసన్ని పురస్కరించుకొని కారంపూడి 2టౌన్ ఏకాలవ్య ఎరుకల సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కంప. నాగరాజు పర్యవేక్షణలో గ్రామదేవత అంకళమ్మ కు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కుంకుమ బండిని వైఎస్ఆర్సీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి కుంకుమ బండిని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రావణమాసం అనగానే గ్రామదేవతలను పూజించుకునే పండుగ అని సంప్రదాయబద్ధంగా అంకళమ్మ అమ్మవారికి, పోలేరమ్మ అమ్మవారికి ఇతర అమ్మవార్లకు బోనాలు సమర్పించటం అనవయతీ అని అయన అన్నారు. శ్రావణమాసంలో అన్ని కులాల వారు అమ్మవారికి బోనాలు కుంకుమ బండ్లు ఏర్పాటు చేసి మొక్కు తీర్చుకుంటారని ఇలాంటి కార్యక్రమల వల్ల గ్రామ ప్రజలు గ్రామానికి చెందిన రైతులు సుబిక్షంగా ఉండాలనే ఉద్దేశంతోనే శ్రావణమాసంలో ఇలాంటి కార్యక్రమలు ఏర్పాటు చేస్తారని అయన అన్నారు. అమ్మవారి దయతో ప్రతిఒక్కరూ ఆరోగ్య కరంగా ఉంది కరోనా బారిన పడకుండా ప్రజలను అంకళమ్మ తల్లి రక్షించాలని వేడుకున్నట్లు అయన అన్నారు. స్థానిక ఇందిరానగర్ నుంచి బోనాలతో అంకళమ్మ దేవాలయనికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ సెంటర్లోని పోలేరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మునుసుబు పలిశెట్టి. కోటేశ్వరరావు, ఏకాలవ్య ఎరుకల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎం ఈ ఓ కె ఎస్ వి ప్రసాద్..

బంటుమిల్లి సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు బంటుమిల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఎం ఈ ఓ కే ఎస్ వి ప్రసాద్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బాటలో నడిచే ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఆయన దేశానికి చేసిన సేవ మరువలేమని అన్నారు ఇప్పుడున్న ఉపాధ్యాయులంతా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది రాధాకృష్ణ ఉన్నటువంటి స్థాయికి విద్యార్థులు ఎదిగేలా కృషి చేయాలన్నారు బంటుమిల్లి కృత్తివెన్ను పెడన మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఎంఈఓ తెలియజేశారు సి ఆర్ పి బుజ్జి కోఆర్డినేటర్ పద్మరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: కారంపూడి ఎస్ఐ వి. బాలకృష్ణ



కారంపూడి, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: గురజాల డిఎస్పీ ఆదేశాలకు అనుగుణంగా డివిజన్ పరిధిలోని కారంపూడి మండలంలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు కారంపూడి ఎస్ఐ వి. బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనుమతి లేకుండా రాజకీయ పార్టీ సమావేశాలు, ధర్నాలు, ర్యాలీలు, స్లోగన్లు, స్పీచ్ లు నిర్వహించవద్దని ఆలా నిర్వహించిన వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని అయన అన్నారు. 30యాక్ట్ ఈ నెల 1వ తేది నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు అమలు లో ఉంటుంది అని ఎవరైనా సభలు సమావేశాలు ఏర్పాటు చేయాలి అనుకుంటే 48 గంటలు ముందుగా పోలీస్ శాఖ అనుమతి పొందలని అయన అన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంగిస్తే ఎంతటివరైనా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ బాలకృష్ణ కోరారు.

## నరసరావుపేట పార్లమెంట్ సభ్యులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పోరేషన్ల డైరెక్టర్లు



గుంటూరు, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణానికి చెందిన చింతా కిరణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ డైరెక్టర్గా నియమితులయ్యారు. పెదకూరపాడుకు చెందిన వింతా శివనాగిరెడ్డి సోషల్ వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్గా నియమితులయ్యారు. గుంటూరు పట్టణానికి చెందిన కొత్తా చినపరెడ్డి(పాదయాత్ర చిన్నపరెడ్డి) నెడ్క్యాప్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ముగ్గురు గుంటూరు, విద్యానగర్లోని ఎంపీ కార్యాలయం నందు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ఎంపీ అభినందించి, ఆయా శాఖల్లో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డిని సత్కరించిన పూర్వ విద్యార్థులు



రాజుపాలెం, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: గురువు, రాష్ట్ర అధ్యాపక ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డిని అదే ఆవరణలో పూర్వ విద్యార్థులు గురు పూజోత్సవం నాడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గురు శిష్య బంధం అజరామరమని కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా బ్రతికి ఉన్నంత కాలం శిష్యుల ఉన్నతిని కాంక్షించే వారే నిజమైన గురువని అన్నారు. పాతికేళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈరోజున అదే ప్రదేశంలో నన్ను సత్కరించడం నా జీవితంలో తియ్యని జ్ఞాపకంగా ఉంటుందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కబీర్ దాసు దేవుడు, గురువూ పక్కపక్కనే ఉంటే ముందుగా గురువుకే నమస్కారం చేస్తాను అన్నారని అలాంటి గౌరవ స్థానం గురువుకి మాత్రమే దక్కిందని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు రాంబాబు, రామిరెడ్డిలు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను నిజాయితీతో అధిగమించి ఎలా స్థిరపడాలో నేర్పిన మాష్టారిని సన్మానించు కోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పుణ్యాల రామిరెడ్డి, బుర్రి రాంబాబు, బత్తుల శ్రీనివాస రెడ్డి, నలగొర్ల రామయ్య, రఘు, పిడుగురాళ్ల మున్సిపల్ కౌన్సిలర్ మధు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బయ్య చౌదరిని కలిసిన వైఎస్సార్సిపి నాయకులు



ఏలూరు,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గ పార్టీ ఆఫీసులో దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి ని రాష్ట్ర ఫారెస్ట్ డేవ్లోమెంట్ డైరెక్టర్ గా నియమితులైన శ్రీ పళ్ళెం ప్రసాద్ దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి గారి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు వారి వెంట వైఎస్ఆర్ సీపీ నాయకులు పి శ్రీనివాస రాజు కృష్ణారావు మాదేపల్లి సర్పంచ్ కొర్రపాటి ప్రభుదేవా మండల అధ్యక్షులు తేరా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా నన్ను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉపా ముఖ్యమంత్రి వర్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ ఎంపీ కోటగిరి శ్రీధర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే కొఠారు చౌదరి గారికి మా దెందులూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులకు అభిమానులకు మా అక్కా చెల్లెమ్మలకు హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## తోడు-నీడ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఫోటోగ్రాఫర్ మహాలక్ష్మి



నరసరావుపేట, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: రెండు తెలుగు రాష్ట్రాల మొట్ట మొదటి మహిళా ఫోటోగ్రాఫర్ మహాలక్ష్మి జన్మదిన వేడుకలను ఆదివారం నరసరావుపేటలోని వినుకొండ రోడ్ లో గల తోడు-నీడ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. గోదా రమేష్ కుమార్ హాజరయ్యారు. మహాలక్ష్మి మరియు వారి కుటుంబ సభ్యులు వయో వృద్ధులందరికీ ముందుగా బ్రెడ్లు మరియు పండ్లను అందించారు. అనంతరం తోడు-నీడ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అనురాధ రెడ్డికి బియ్యం మరియు నిత్యావసరాలు అందించి వృద్ధులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ మహాలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ వారి శుభ కార్యాలను వృద్దులు మరియు అనాథల మధ్య జరుపుకోవడం వలన వారందరినీ మనం ఆదరించిన వారమవుతామని ఇటువంటి మంచి కార్యక్రమాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం



మహాలక్ష్మి మాట్లాడుతూ తన పుట్టిన రోజు వేడుకను వయో వృద్ధుల మధ్య కుటుంబ సభ్యులతో కలసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్ లో కూడా ఆశ్రమానికి తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి కుటుంబ సభ్యులు వెంకట రమణ,రాఘవేంద్ర,మధుమతి,శేషు,తోడు నీడ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అనురాధ రెడ్డి పాల్గొన్నారు.

## జగన్కు కృతజ్ఞతలు




ఏలూరు. సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం ఏపీ స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన శ్రీ మెట్టపల్లి సూర్యచంద్ర రావు(సూరిబాబు) , ఏపీ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ గా నియమితులైన ఎం.సూర్యనారాయణ(కొత్తూరు మాస్టర్) మరియు ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన శ్రీపళ్లెం ప్రసాద్ . కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన డైరెక్టర్స్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి ఆశీస్సులతో వారి ఆశయాలకు అనుగుణంగా ఉపా ముఖ్యమంత్రివర్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ ఎంపీకోటగిరి శ్రీధర్ దెందులూరి శాసనసభ్యులు కొటార్ అబ్బయ్య చౌదరి వారి ఆశీస్సులతో వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు వివిధకార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు నియోజకవర్గం నాయకులకు అభిమానులకు అక్కా చెల్లెమ్మలకు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## నకరికల్లు లో శాంతి రామ్ హాస్పిటల్ నంద్యాల వారి ఉచిత మెగా వైద్య శిబిరం



నరసరావుపేట, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన నకరికల్లు లో శాంతి రామ్ హాస్పటల్ నంద్యాల వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరియు హార్ట్ చెకప్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నకరికల్లు మండలం ఎస్సై పి ఉదయ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా నంద్యాల నుండి ఇక్కడికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్న డాక్టర్లకు అభినందనలు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు పేదలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, ప్రజలు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన నకరికల్లు గ్రామ పెద్దలకు ఆయన మరియు ఈ కార్యక్రమానికి అల్పాహారం ఏర్పాటుచేసిన ,,"నేటి యువత"సభ్యులకు అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆది ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాళంగి నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కొణతం అంజి రెడ్డి సంగుల మల్లికార్జున రావు. రామ చౌడ రెడ్డి మరియు నేటి యువత సభ్యులు నాగూర్ యా మర్తి రాము మౌలాలి అల్లాబక్షు తంగెడ సుభాని ఆత్మకూరు పూర్ణచంద్రరావు నర్సిరెడ్డి లాయర్ జిలాని గఫూర్ మెకానిక్ మస్తాన్ టైలర్ జిలాని సయ్యద్ సైదా పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు లేవు



కావలి, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: కరోన విపత్కర పరిస్థితుల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు కావలి డివిజన్ పరిధిలో ఇవ్వడం లేదని డిఎస్పీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10వ తేదీన వినాయక చవితి పండుగను విశ్వాసాలకు అనుగుణంగా గృహాలలోనే జరుపుకోవాలని ప్రజలను సూచించారు. కరోన కేసులు తగ్గాయి కానీ మరలా పెరుగుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు అపోహాలు వచ్చాయి ,అనుమతులు మాత్రం ఎవరికి ఇవ్వలేదని తెలిపారు. పాట కచేరి ,గ్రూప్ డ్యాన్స్ లు వంటి కార్యక్రమాలు నిర్వహించరాదని అన్నారు

## డిఎస్పీని సత్కరించిన వాసవి క్లబ్ సభ్యులు



కావలి సెప్టెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి :వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ ఆధ్వర్యంలో డిఎస్పీ ప్రసాద్ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో వేద మంత్రాల ఆశ్వీర్యాధంతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో ఆయన వృత్తి పట్ల చేసిన సేవలను కొనియాడారు. కరోన కట్టడిలో చేయడంలో ,ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రధాన పాత్ర వహించారు. వాసవి క్లబ్ సభ్యులు పాదర్తి నాగరాజు ,కర్నాటి సుబ్బారావు ,గాధం శెట్టి వేణుగోపాల్ ,గోనుగుంట సునీల్ ,చన్నా మనోహర్ ,సురేష్ ,కృష్ణ ,మని శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 06, సెప్టెంబరు 2021

# మెడలు వంచే మేటి తరుణం!

కరోనా వైరస్ మన మధ్య ఇక స్థిరపడబోతోందా? దాంతో మనిషి శాశ్వత సహజీవనం ఖరారై నట్టేనా? రాను రాను ప్రభావం తగ్గి మహమ్మారి కాస్త అంటువ్యాధిగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయా? డెంగ్యూ, మలేరియా, ఇతర ఫ్లూ జ్వరాల్లాగే ఇదీ సాధారణమవుతోందా? ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ ప్రశ్నల్ని రేకెత్తిస్తున్నాయి. సమాధానం ఇదమిద్ధంగా చెప్పలేకపోవడానికి... తరచూ రూపం స్వభావం మార్చుకుంటూ వైరస్ పుట్టిస్తున్న కొత్త వైవిధ్యాలు (వేరియంట్స్) ఒక కారణమైతే, వేర్వేరు దేశాల్లో, ప్రాంతాల్లో, కాలాల్లో వైరస్ ప్రభావా నికి తలెత్తుతున్న విభిన్న పరిణామాలు మరో కారణం!కొన్ని చోట్ల వైరస్ వ్యాప్తి వేగంగా, ప్రభావం తీవ్రంగా, మరణాల రేటు అధికంగా ఉంటోంది. అదింకా ఆందోళనకు గురిచేస్తూనే ఉంది. మరికొన్ని చోట్ల ప్రభావం తక్కువగా, వ్యాధి వ్యాప్తి, కేసుల సంఖ్య నామమాత్రంగా ఉంటోంది. వ్యాధి సోకిన వారు ఆస్పత్రిపాలు కావాల్సిన పరిస్థితులు కూడా అరుదుగానే వస్తున్నాయి. ఇందుకు, ఇతరేతర కారణాలతో పాటు రెండు డోసుల టీకా ప్రక్రియ పూర్తయి ఉండటం కూడా కారణమేనని పలు అధ్యయనాలు వెల్లడించాయి. యునైటెడ్ కింగ్డమ్‌కు చెందిన 'లాన్సెట్' అధ్యయనంతో పాటు అమె రికా 'వ్యాధి నివారణనియంత్రణ కేంద్రం' (సీడీసీ) పరిశోధన ఫలితాలూ ఇదే చెప్పాయి. విశ్వ వ్యాప్తంగా.. టీకాలిచ్చే ప్రక్రియలో వ్యత్యాసాలున్నాయి. ఇవి వైరస్ ప్రభావం హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయి. మరోపక్క, వైరస్ కొత్త వైవిధ్యాలు ఈ సమీకరణాలను తలకిందులు చేస్తున్న ఘటనలూ నమోదవుతున్నాయి. రెండు డోసులు తీసుకున్న వారినీ డెల్టా ప్లస్ పలుచోట్ల వేధించింది. అభివృద్ధి చెందిన సమాజాల్లో ఇది కొంత ఆందోళన రేపింది. రెండు డోసుల టీకా వేసుకొని కూడా వారు మూడో, నాలుగో (బూస్టర్) డోస్‌కు పరుగులు తీస్తున్నారు. ఇక అభివృద్ధి చెందుతున్న, చెందని చాలా దేశాల్లో టీకా ప్రక్రియ ఇంకా మందకొడిగానే సాగుతోంది. వ్యాధి వ్యాప్తి ప్రభావాలు, మహమ్మారిని ఎదుర్కొనే ఉమ్మడి పోరు... ఇట్లా ఎలా చూసినా ఈ అంతరాలు, అసమానతలు మంచిది కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్వో) హెచ్చరిస్తూనే ఉంది. సామూహిక రోగ నిరోధకత బలపడేందుకు, వైవిధ్యాలకు వెళ్లనీకుండా వైరస్‌ను కట్టడి చేసేందుకు... ఏకరీతి టీకా విధానం మంచిదని ఆ సంస్థ భావన! కానీ, అమెరికా, చైనా, ఇజ్రాయిల్, బెహరాన్... వంటి దేశాలు అధికారికంగానే బూస్టర్ డోస్‌కు అనుమతించాయి. ఇది, ఇప్పటికింకా రెండు డోసులు దక్కని వారిని కలతకు గురిచేస్తోంది. 'రెండు డోసుల' సామర్థ్యంపై పలువురిలో సందేహాలనూ రేపుతోంది. ఇకపై అసంఖ్యాకంగా కరోనా వైరస్ వైవిధ్యాలకు గల ఆస్కారాన్ని శాస్త్రవేత్తలు, ఇతర నిపుణులు నొక్కి చెబుతున్నారు. ఇప్పటికే, ఆల్ఫా, బీటా, గామా, డెల్టా, డెల్టా ప్లస్... ఇలా పలు వైవిధ్యాలు వెలుగు చూశాయి. కోవిడ్ రెండో అలలో బి.1.621 వైవిధ్యం భారత్‌తో సహా పలు దేశాల్లో విధ్వం సమే సృష్టించింది. అమెరికా, కెనడా, ఐరోపా దేశాలు, చివరకు చైనా కూడా డెల్టా ప్లస్‌తో కష్టాల నెదు ర్కొన్నాయి. ఇప్పుడు సి.1.2 గురించిన హెచ్చరికలు వస్తున్నాయి. గడచిన ఏడాదిన్నర కాలంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 22 కోట్ల మంది కోవిడ్ వ్యాధిబారిన పడ్డట్టు లెక్కలున్నాయి. 45 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవి ప్రామాణిక లెక్కలు కావని, ఇంకా వెలుగుచూడని గణాంకాలూ ఉన్నాయని డబ్ల్యుహెచ్వో కూడా అంగీకరిస్తోంది. స్థూలంగా ఒకవైపు కరోనా మహ మ్మారి ప్రభావం తగ్గినట్టు కనిపిస్తున్నా, మరోవైపు వివిధ దేశాల్లో రెండో, మూడో, నాలుగో అలలు చెలరేగుతున్నాయి. దీంతో మానవాళి భయాందోళనలు వీడి కొంతకాలంపాటు జాగ్రత్తలు పాటిస్తూ ఉండటం మంచిదని వైరాలజిస్టులు, నిపుణులు చెబుతున్నారు. పరిణామాల్ని నిశితంగా గమనిస్తూ, కోవిడ్ నిబంధనావళిని విధిగా పాటిస్తూ, టీకా ప్రక్రియను వేగిర పరుస్తూ... ముందుకు సాగడం మంచిదనే నిపుణుల అభిప్రాయం వ్యక్తమౌతోంది. జీవితంతో పాటు జీవనోపాధులూ ముఖ్యమే కనుక ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేసే కార్యాచరణ వేగవంతం చేయాలనే సూచనలు వస్తున్నాయి. భారత్‌లో బడులు, ఇతర విద్యాసంస్థలు చాలా వరకు మొదలయ్యాయి. వర్తక, వాణిజ్య, ఉత్పత్తి, సేవా, క్రీడా, వినోద కార్యకలాపాలూ క్రమంగా వేగం పుంజుకుంటున్నాయి. ఒకవైపు కోవిడ్-19 రెండో అల మందగిస్తూ, మూడో అల హెచ్చరికలు వస్తున్న సంధికాలమిది. అల రాకకు సంబంధించి నిర్దిష్టంగా కొన్ని సంకేతాలూ ఉన్నాయి. కేరళ వంటి రాష్ట్రాల్లో అసాధారణ సంఖ్యలో కేసులొస్తున్నాయి. రోజుకు 45 నుండి 47 వేల కొత్త కేసులు దేశ వ్యాప్తంగా నమోదవుతుంటే, అక్కడే 30 వేలకు పైగా ఉంటున్నాయి. దేశంలో టీకాలిచ్చే ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకున్నా... ఆశాజన కంగానైతే ఉంది. కిందటి వారం 4.5 కోట్ల డోసులు, ఒకే రోజు కోటికి పైగా డోసులు ఇచ్చి కొత్త ఆశలు కల్పించారు. మళ్లీ ఎందుకో ఈ ప్రక్రియ ఢీలా పడింది. వైద్యం, అందుకవసరమైన సదుపాయాల పరంగా ఒక నిర్దిష్ట వ్యవస్థ ఇప్పటికే ఏర్పడింది. కేంద్ర వైద్యారోగ్య శాఖ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని వివిధ సంస్థలు తాజా సమాచారంతో ఎప్పటికప్పుడు విధివిధానాలు పురమాయి స్తుంటే, మూడో అల ఎదుర్కోవడానికి రాష్ట్రాలు సన్నద్ధతతోనే ఉన్నాయి. ఇక పౌర సమాజం అప్ర మత్తంగా ఉండటమే ఎంతో ముఖ్యమైంది. నాణ్యమైన మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం, ఎప్పటికప్పుడు శానిటైజర్లతో శుభ్రత పాటించడం వంటి కోవిడ్ సముచిత వర్తన (సీఏబీ)తో ప్రతివ్యక్తీ వ్యవహరించి వైరస్‌ను బలహీనపరచాలి. మహమ్మారిని సాధారణ అంటువ్యాధి కింద మార్చే అవకాశాన్ని చేజారనీయొద్దు!

# క్విడ్‌ప్రోకో నుంచి మానిటైజేషన్ దాకా !

ఎపిప్రభుత్వం అమరావతి భూముల కొనుగోలుకు సంబంధించి పెట్టిన ఇన్‌సైడర్ కేసులను హైకోర్టు కొట్టివేసింది. సాంకేతికంగా దీనికి ఇన్‌సైడర్ నిబంధనలు వర్తించవని, ఆస్తి సమకూర్చుకోవడం రాజ్యాంగంలోని 19(1ఎఫ్), 31 అధికరణల కింద హక్కు అని తేల్చి చెప్పింది. రైతుల దగ్గర సమీకరించిన 30వేల ఎకరాల భూమిలో సింగపూర్ ద్వారా అభివృద్ధి చేస్తామని గత ప్రభుత్వం చెబితే జగన్ సర్కారు వచ్చాక వారు చడీ చప్పుడులేకుండా నిష్క్రమించారు. ఈ ప్రభుత్వం కొత్త పాలనా రాజధానిగా అభివృద్ధి చేస్తానంటున్న విశాఖలో గంగవరం రేవును కారుచౌకగా అదానీ గ్రూపునకు విక్రయిస్తోంది. మధురవాడ ఐటిసెజ్‌లో ఎకరా 20 కోట్లుచేసే భూమిని ఎకరా కోటికే ఆ గ్రూపు వశం చేసుకుంది. సిబిఐ చేపట్టిన కేసులలో దర్యాప్తు ఎంతవరకు వచ్చిందో తెలియడం లేదని సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనిపై వెంటనే తమకు వివరాలతో నివేదిక సమర్పించాలని న్యాయమూర్తులు కిషన్‌కౌల్, సుందరేశన్‌లతో కూడిన ధర్మాసనం ఒక కేసు విచారణ సందర్భంగా ఆదేశాలిచ్చింది. ప్రజాప్రతినిధులపై వున్న కేసులు ఏడాదిలోగా పూర్తి కావాలని గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఏమయ్యాయనేదానిపై ప్రధాన న్యాయమూర్తి ఎన్‌విరమణ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. వాటికోసం ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు అవకాశం పరిశీలించాలని ఆదేశాలిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నాయకులపై పాత కేసులలో ఎఫ్‌ఐఆర్‌లు దాఖలుచేసిన సిబిఐ బిజెపిలోచేరిన ప్రతిపక్ష నాయకుడైన సువేందు అధికారిని, ఆపార్టీలోనే చేరి ఇటీవల మళ్లీ టిఎంసివైపు వచ్చిన ముకుల్‌రాయ్‌ని మినహాయించింది. టిడిపిలో వుండగా సిబిఐ,ఇడి దాడులకు గురైన సుజనాచౌదరి, సిఎంరమేష్ వంటి ఎంపీలు బిజెపిలో విలీనమైనాక కొంత సురక్షితంగావున్నారు. అదే టిడిపి పూర్వనేత టిఆర్ఎస్ ఎంపినామానాగేశ్వర రావు సంస్థపై దాడులు జరిగాయి. ఇక ఎపి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తదితరులపై నడుస్తున్న కేసులలో బెయిలు రద్దు కోసం దాఖలైన పిటిషన్‌లో సిబిఐ దాగుడుమూతలాడుతున్నది. ఈ కేసుల్లో రెండవ నిందితుడుగా వున్న విజయసాయిరెడ్డికి విదేశాలకు వెళ్లేందుకు అనుమతి లభించింది. బెయిలు రద్దు పిటిషన్ వేసిన ఎంపి కూడా బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసులను ఎదుర్కొంటున్నారు. ఒబులాపురం అక్రమ మైనింగ్ కేసులో దర్యాప్తు విచారణ జాప్యం రీత్యా తన బెయిలు నిబంధనలు సడలించి స్వస్థలమైన బళ్లారి వెళ్లడానికి అనుమతించాలని బిజెపి మాజీ మంత్రి గాలి జనార్ధనరెడ్డి చేసిన అభ్యర్థనకు ఆమోదం లభించింది. అప్పట్లోనే సంచలనం కలిగించిన ఐనాక్స్ కేసులో మాజీ కేంద్రమంత్రి చిదంబరం ఆయన కుమారుడు కార్తిలను కూడా బాగా వెంటాడినప్పటికీ ఎట్టకేలకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి లభించింది. 2జి కేసులో నిందితులూ కొంత స్వేచ్ఛగానే సంచరిస్తున్నారు. హైదరాబాదులో కార్వే కంపెనీ లక్షమంది షేర్‌హోల్డర్లను ముంచి వేల కోట్లు గల్లంతు చేసిన కేసు మామూలుగానే నడుస్తున్నది తప్ప ఒకప్పుడు సత్యం కుంభకోణంలా పెద్ద ప్రచారం పొందడం లేదు. ముంబయిలోనైతే పోలీసులు మీడియా మాఫియాల పీటముడిలో శివసేన, ఎన్‌సిపి బిజెపి అన్నీ చిక్కుకుపోయాయి.

**అమరావతి నుంచి అదానీదాకా**

ఎపిప్రభుత్వం అమరావతి భూముల కొనుగోలుకు సంబంధించి పెట్టిన ఇన్‌సైడర్ కేసులను హైకోర్టు కొట్టివేసింది. సాంకేతికంగా దీనికి ఇన్‌సైడర్ నిబంధనలు వర్తించవని, ఆస్తి సమకూర్చుకోవడం రాజ్యాంగంలోని 19(1ఎఫ్), 31 అధికరణల కింద హక్కు అని తేల్చి చెప్పింది. రైతుల దగ్గర సమీకరించిన 30వేల ఎకరాల భూమిలో సింగపూర్ ద్వారా అభివృద్ధి చేస్తామని గత ప్రభుత్వం చెబితే జగన్ సర్కారు వచ్చాక వారు చడీ చప్పుడులేకుండా నిష్క్రమించారు. ఈ ప్రభుత్వం కొత్త పాలనా రాజధానిగా అభివృద్ధి చేస్తానంటున్న విశాఖలో గంగవరం రేవును కారుచౌకగా అదానీ గ్రూపునకు విక్రయిస్తోంది. మధురవాడ ఐటిసెజ్‌లో ఎకరా 20 కోట్లుచేసే భూమిని ఎకరా కోటికే ఆ గ్రూపు వశం చేసుకుంది. హైదరాబాద్‌లో భారీ రియల్ ఎస్టేట్ ప్రయోజనాలతో ఎల్‌అండ్‌టికి ఇచ్చిన మెట్రోలో వాటాను అమ్మకానికి పెట్టగా జిఎంఆర్ గ్రూపు తీసుకుంది. విశాఖ ఉక్కునే ప్రైవేటుపరం చేయడానికి కేంద్రం పథకాలు ప్రకటిస్తే రాష్ట్రం నామకార్థపు నిరసనకు పరిమితమైంది. ఇప్పుడు ఏకంగా దేశంలోని ప్రభుత్వ ఆస్తులను పంచాయతీల స్థాయి దాకా నగదీకరణ(మానిటైజేషన్) చేసేందుకు నాలుగు సూత్రాల కార్యక్రమం ప్రకటించింది. అవినీతి ఆరోపణల మధ్య రాఫెల్ యుద్ధ విమానాలు ఫ్రాన్స్ నుంచి ఎగిరివచ్చేశాయి. రాఫెల్ విమానాలు వచ్చేశాయి గాని రాహుల్‌గాంధీ కుదుట పడలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎకసెక్కం చేశారు. మొదట్లో చెప్పుకున్న సుప్రీం కోర్టుకు వస్తే కార్పొరేట్ తిమింగళాలు పాలకపార్టీలకు నిధులిచ్చేసి తర్వాత తమ గుప్పెట్లో పెట్టుకునే ఎన్నికల బాండ్లపై కనీస విచారణకు ప్రాధాన్యత నివ్వడం లేదు. చెప్పాలంటే ఇలాటి ఉదాహరణలు మరెన్నో వున్నాయి. వీటన్నిటిలో ఉమ్మడి సూత్రాలు ఏమిటి ?

**మొదటిది : రాజకీయమే రాజశాసనం**

మొదటిది రాజకీయకోణం. జిబిఐ ఎన్‌ఫోర్స్‌వెంట్ డైరెక్టరేట్, ఐటి వంటివాటిని రాజకీయ ప్రయోజనాలకోసం కేంద్రం వినియోగిస్తున్నది. గతంలో కాంగ్రెస్ హయాంలోనే పంజరంలో చిలుకగా తనను తాను సుప్రీం కోర్టు ముందు అభివర్ణించుకున్న ఆ సంస్థ ఇప్పుడు మరింత పక్షపాతమయమైంది. వివక్షకు మారుపేరైంది. ఫిర్యాదులు స్వీకరించడం దర్యాప్తు, ఎఫ్‌ఐఆర్ ప్రతిదీ రాజకీయరంగు పులుముకున్నది. బిజెపిలో వున్నవారిపై కేసులు నామమాత్రం కాగా దానికి అనుకూలమైన వారికి, లోబడిన వారికి కొంత సానుకూలత చూపిస్తూనే గుప్పెట్లో అట్టిపెట్టుకోవడం అనధికార సూత్రంగా మారింది. బిజెపి నాయకులు తాము ప్రతిపక్షంగా వున్న రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను జైలుకు పంపిస్తామనడం ఊతపదంగా చేసుకోవడం తెలుగు రాష్ట్రాలలో చూస్తున్నాం. వారు ఏ హెూదాలో ఆ మాట అంటున్నారో తెలియదు గాని పాలక ప్రాంతీయ పార్టీలపై ఆ ప్రభావం పడి ఒత్తిడికి లోబడిపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. కేరళ పినరయి విజయన్ ప్రభుత్వం ఈ తరహా వివాదాల బెడదలేకున్నా కేంద్ర సంస్థల పోకడలను న్యాయస్థానంలోనే సవాలు చేసింది. తీవ్రఆరోపణలు దర్యాప్తులు ఎదుర్కొంటున్న మమతా బెనర్జీ సర్కారు కూడా కేంద్రం ద్వంద్వ నీతిని ప్రశ్నిస్తున్నది. అనేక హైకోర్టులు సిబిఐ తీరును తప్పు పడుతున్నాయి. సిబిఐ డైరెక్టర్‌గా నియమించలేకపోయిన రాకేష్ ఆస్తానాను ఢిల్లీలో పునర్నియమాకం చేయడం ఈ బలీయ బంధానికి

**రెండు : అలసత్వం,అత్యుత్సాం**

ఏదైనా కేసులో వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు చేసి నిజానిజాలు నిర్ధారించడం ముఖ్యం. కాని రాజకీయ కారణాల వల్ల చేసే ఆలస్యాలు లేదంటే అత్యుత్సాహాలతో ఈ ప్రక్రియ నడుస్తుంటుంది. అక్రమ వ్యవహారాలు నడిపే వారెప్పుడూ పత్రాలు రాసుకోరు. చట్టానికి చిక్కకుండా కావలసినన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. కనుక స్పష్టమైన ఆధారాలు(క్లించింగ్ ఎవిడెన్స్) దొరకడం అంత సులభం కాదు. పట్టుదలగానూ వృత్తినైపుణ్యంతో వెంటపడాలి. రాఫెల్ విమానాల సంఖ్య బాగా కుదించి, రేటు రెట్టింపునకు పెంచడానికి ప్రధాని మోడీ ప్రత్యేక శ్రద్ధతో అప్పటి ఫ్రాన్స్ అధ్యక్షుడు మార్కోన్‌తో అనూహ్య చర్చలు జరపడానికీ అక్కడ సాగుతున్న దర్యాప్తులకు సంబంధం ఏమిటో పరిశోధిస్తే గాని తెలియదు. సుప్రీం కోర్టు మొదటే తోసిపుచ్చడంతో అదంతా జరగనేలేదు. భూకుంభకోణాల విషయంలో ఇదే ప్రధాన సమస్య. వైఎస్‌హయాంలో భూములు కేటాయించబడిన సంస్థలు జగన్ సంస్థల్లో పెట్టుబడిపెట్టాయనేది ప్రధాన ఆరోపణ. అప్పుడు తాను ప్రభుత్వంలో లేనని, ఆ సంస్థలు లాభం కోసమే పెట్టుబడి పెట్టి లాభపడ్డాయని జగన్ తదితరుల వాదనగా వుంది. అప్పట్లో ఆయనను అరెస్టు చేసి 16నెలలు జైలులో పెట్టారు గాని ఇప్పుటికీ చాలాకేసులలో అభియోగాలే పూర్తిగా దాఖలుచేయలేదు. గాలి జనార్ధనరెడ్డి కేసుల్లోనూ అదే పరిస్థితి. అమరావతి భూముల కొనుగోళ్లలో పెద్దల హస్తం, సింగపూర్‌తో లావాదేవీలు బహిరంగ విషయాల్లే అయినా ఆధారాలదే సమస్య. మోడీతో చెడినప్పుడు ఈ కారణంగానే చంద్రబాబు ప్రభుత్వం సిబిఐకి అనుమతి నిరాకరించింది. తనను అరెస్టు చేయాలని చూస్తున్నారని ఆయన శాసనసభలో మాట్లాడారు. అయిదేళ్ల తర్వాత జగన్ ప్రభుత్వం ఆ విషయాలు తిరగదోడి సిబిఐని విచారణ కోరితే కేంద్రం సిద్ధపడలేదు. దమ్మాలపాటి శ్రీనివాస్. ఈ కొనుగోళ్లు జరిగినపుడు ఆయన అదనపు ఎజి మాత్రమే గనక రాజ్యాంగ పరంగా రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదని హైకోర్టు చెప్పింది. ఒక విధంగా జగన్ కేసుల్లో వాదన ఇదే. అక్కడ పెట్టుబడి పెట్టిన వ్యాపారవేత్తలు గాని ఇక్కడ భూములు అమ్మిన రైతులు గాని తాముగా ఫిర్యాదులు చేయలేదనేది మరో ఉమ్మడి అంశం. అనుకోని లింకులు ఏమైనా దొరికితేనో ,ఎవరైనా అప్రూవరుగా మారితేనో, పోలీసులు, సిబిఐ స్వతంత్రంగా లోతుగా దర్యాప్తు చేస్తేనో మాత్రమే పూర్తి వివరాలు వస్తాయి. అదైనా జయలలిత కేసులో వలె ఎంత ఆలస్యం అవుతుందో చెప్పలేము. ఇన్ని కారణాల వల్ల చాలా కేసులు రాజకీయ విమర్శలతో వివాదాలతో ముగిసిపోతుంటాయి. జైలుకు వెళ్లిన లాలూప్రసాద్ యాదవ్, శశికళ, చౌతాలా వంటివారు తిరిగివచ్చి రాజకీయాల్లో పాల్గొనడం చూస్తూనే వున్నాం. ఈ లోగా వారి వారసులు ఆ లోటు భర్తీ చేసి నాయకులైపోతారు

**మూడు:చిల్లర నుంచి టోకు పాలసీ**

సరళీకరణ ముప్పయ్యేళ్ల తర్వాత ఈ శషభిషల అవసరమే లేకుండా పోయింది. ప్రతిదీ టోకున ప్రైవేటు పరం చేసేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైపోయింది. బివోపిని ఇప్పుడు మానిటైజేషన్‌గా మార్చింది. ఏదైనా, ఎంతకాలమైనా, ఏవిధంగానైనా ప్రైవేటుపరం చేయొచ్చు. జాతీయ రహదారులు, రైల్వేలు, రవాణాసంస్థలు, రేవులు, టెలికాం, బ్యాంకులు, బీమా, రక్షణ, సేవలు, భూములు ఒకటేమిటి ఇందుకు మినహాయింపే లేదు. పైగా టెండర్లకు ఎవరూ రావడం లేదని షరతులు సడలించడం, ప్యాకేజీలివ్వడం, రాయితీలు పెంచడం సర్వసాధారణమైంది. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు, నవయుగ మెగా వంటి భారీ కాంట్రాక్టు సంస్థలు, ఎల్‌అండ్‌టి షాపూర్జీ వంటి నిర్మాణ సంస్థలు వ్యవస్థలో భాగాలైపోయాయి. రాష్ట్రాల స్థాయిలోనూ ఫార్మా కంపెనీలు, రియలెస్టేట్, మీడియా సంస్థలు అనధికార స్థానం పొందాయి. ఈ సంస్థలు గనక తమ ప్రత్యర్థి పార్టీలకు విరాళం ఇచ్చాయని తెలిస్తే అప్పుడు మళ్లీ వేట మొదలవుతుందని హైదరాబాదులోనే కొంతకాలం కిందట జరిగిన దాడులు స్పష్టం చేశాయి. ఆ మాటకొస్తే పెద్ద పార్టీల నేతలలో ప్రముఖులంతా మరోవైపున బడా వ్యాపార వేత్తలైపోయారు. ఆ విషయం గర్వంగా చెప్పుకుంటున్నారు కూడా. గతంలో మాదిరి క్విడ్ ప్రోకోల అగత్యమే లేకుండా ఏదైనా అమ్మకానికి పెట్టొచ్చు. అందులో ఎవరి వాటా ఎంతో ఎప్పటికీ బయటకు రాకపోవచ్చు. ఎన్నికల కోసం ముందే నిధులు జమ చేసుకోవలసిన అవసరం లేకుండా ఎలక్టొరల్ బాండ్ల ద్వారా వేలకోట్లు ఇచ్చేయవచ్చు. బిజెపికి అధికారికంగానే మూడున్నర వేలకోట్లకు పైగా నిధులు అందినట్టు లెక్కలు చెబుతూనే వున్నాయి. లంచం, ముడుపు, కుంభకోణం, స్కామ్ వంటి రకరకాల పేర్లతో పిలవబడిన అవినీతి ఈ విధంగా అధికార విధానస్థాయి పొందడం స్వాతంత్ర అమృతోత్సవంలో గరళం లాంటి వాస్తవం. ప్రజాప్రతినిధులపై కేసుల విషయంలోనే విచారణకు న్యాయమూర్తులు దర్యాప్తునకు అధికారులు తగినంతమంది లేరని సిజెఐ రమణ స్వయంగా వ్యాఖ్యానించారు. ఉన్నమేరకు కూడా మన న్యాయవ్యవస్థ వ్యక్తిగత ఆస్తి, వ్యాపార స్వాతంత్రం ఎప్పుడూ పరమ పవిత్రంగా చూస్తుంది. రాజకీయ నేతలపై ప్రభుత్వాలపై ఇంతగా మాట్లాడే కోర్టులు కార్పొరేట్ల నిర్వాకాలకు సమాన ప్రాధాన్యతనివ్వకపోవడం అందుకో ఉదాహరణ. ఇప్పుడు దేశంలోనే తొలి అర్బిట్రేషన్ కేంద్రం హైదరాబాదులో ఏర్పాటుచేస్తున్నారు. అంటే ఏ న్యాయసూత్రాలకూ వ్యవస్థలతో నిమిత్తం లేకుండా వ్యాపార సంస్థలు తమలో తాము పంచాయితీలు పరిష్కరించుకోవడమన్న మాట. (ఇప్పుడు సింగపూర్‌లో వుంది.) కాని దానికోసం ఒక న్యాయమూర్తిని యావజ్జీవ సభ్యుడుగా ట్రస్టులో పెట్టారు. ఇదంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేర పాకులాట. న్యాయవ్యవస్థ తోడ్పాటు. ఎందుకంటే అది సరళీకరణ వెనకనున్న తాత్వికతను తప్పు పట్టదు. కనుక కోర్టులే అన్నీ సరిచేస్తాయనుకోడం పొరబాటు.



# ఉపాధ్యాయులను పురస్కారాలు, సత్కారాలతో అభినందించిన రోటరీ క్లబ్ సభ్యులు



నరసరావుపేట, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక వినుకొండ రోడ్ లోని రోటరీ భవనంలో ఆదివారం జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆరుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసరావుపేట జేఎన్టీయూ, రోటరీ సభ్యులు విచ్చేశారు. శ్రీ రామకృష్ణ ఓరియంటల్ పాఠశాల నుండి బొందిలి సత్యనారాయణ సింగ్,శంకరభారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వెలగపూడి శ్రీనివాసరావు, కొండకావురు యమ్.పి.పి.స్కూల్ నుండి శ్రీమతి వెడికొండూరి అనురాధ, మునిసిపల్ బాలికల పాఠశాల నుండి యమ్. సులోచన దేవి, నరసరావుపేట జేఎన్టీయూ కాలేజి నుండి వి.వి.సుబ్బారావు లను పురస్కారాలు, గౌరవ సత్కారాలతో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మెళ్ల చెరువు సుమిత్ర కుమార్, సెక్రటరీ వనమా పవన్ కుమార్, గద్దం పురోషొత్తం రాజా,పొట్టి శశిబూషన్, ఎస్.కె.జిలానిమాలిక్,జమ్ముల రాధ కృష్ణ,పొత్తూరి శివ నాగరాజు, కాకుమాను శ్రీనివాసరావు, పాశం కృష్ణ రావు, రాయల శ్రీనివాసరావు, అచ్చుత్,కపిలవాయి రమేష్ చంద్ర దత్, కట్టమూరి అంజినియోలు, కెవి అంజినియోలు,చక్క రాజేష్,రమేష్, రోటారాక్ట్ సభ్యులు తదితరులు వున్నారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక బోధకుడికి, భౌతిక విషయాలు బోధించే ఉపాధ్యాయుడికి మధ్య తేడా ఉంది. ఆధ్యాత్మిక గురువు తన శిష్యుడి ఆలోచనల నుంచి భ్రమలు తొలగించి ఆధ్యాత్మిక దిశగా మళ్లిస్తాడు. దేవుడు, గురువు ఇద్దరు ఎదురుగా ఉంటే ముందు ఎవరికి నమస్కరించాలని సందేహం తలెత్తితే తాను ముందుగా గురువునే ఎంచుకుంటాననే భావన భారతీయ సంప్రదాయంలో ఉంది. గురు బ్రహ్మ, గురూర్ విష్ణు, గురు దేవో మహేశ్వర, గురు సాక్షాత్ పరబ్రహ్మ అంటారు. అంటే, గురువు పరబ్రహ్మ స్వరూపమనని భారతీయుల విశ్వాసం. తల్లిదండ్రులు జన్మనిస్తే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది, వారి ప్రవర్తనను రూపు దిద్దేది ఉపాధ్యాయులే. భావి భారత పౌరులను తీర్చి దిద్దేది కూడా వారే. ఉపాధ్యాయులు దేశానికి ఉత్తమ పౌరులను అందించే సేవకులు. అందువల్ల ఉపాధ్యాయులను గౌరవించడం, సత్కరించడం దేశాన్ని గౌరవించడం, సత్కరించడమే. అదేవిధంగా సమాజంలోని అన్ని రకాలుగా మనం ఎదగాలంటే తల్లిదండ్రులు,గురువులు,పెద్దలు ఆశీస్సులు కూడా ఖచ్చితంగా ఉండలన్నారు



## విద్య అనే మహా సంపదను ఈ సమాజానికి అందిస్తున్న మహానుభావులు గురువులు, ఉపాధ్యాయులు: డా.చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధ్యాయునిగా గుర్తింపు సేవలు పొందటమే కాక సమాజానికి అనేక సేవలు అందిందినాటి బ్రిటిష్ ప్రభుత్వం నుండి బిరుదులు భారత ప్రభుత్వం నుండి భారత రత్న బిరుదు పొందిన స్వర్గీయ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పూనాటి శీను,యార్లగడ్డ లింగయ్య, యాడ్స్ వలి, హుస్సేన్,పత్తి శ్రీనివాసరావు,బాషా, మాబు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్‌లో చనిపోయిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వేటపాలెం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): ఇటీవల రోడ్ యాక్సిడెంట్ లో చనిపోయిన స్నేహితుని కుటుంబానికి బండ్ల బావయ్య హిందూ జూనియర్ కళాశాల 2002 ఎస్.ఎస్.సి బ్యాచ్ ఆదివారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మిత్రుడు యదా పూర్ణ మాట్లాడుతూ వేటపాలెంలోని పల్లపోలు వారి వీధిలో నివసించే గాజుల యుగంధర్ కుమార్ (33) కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారన్న విషయం తెలుసుకొని మిత్రులకు సమాచారం ఇవ్వడంతో వారందరూ కలిసి అతని కుటుంబ సభ్యులకు రూ 33,000/- అందించడం జరిగిందన్నారు. ఆర్థిక సాయం అందుకున్న కుమార్ తల్లి తన స్నేహితుడుని గుర్తు పెట్టుకొని అభిమానంతో ఆర్థిక సాయం అందించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో యదా పూర్ణ, బాలకృష్ణ, హేమ సుందర్, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భవిష్యత్తు చూపేది ఉపాధ్యాయుడే: సర్దార్



వేటపాలెం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): విద్యార్థులకు విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యత, తన ఉజ్వల భవిష్యత్తుకు దారి చూపేది ఒక్క ఉపాధ్యాయుడేనని వేటపాలెం మండలం ప్రైవేటు పాఠశాలల కన్వీనర్ అక్బర్ సర్దార్ అన్నారు. సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కొత్తపేటలోని శ్రీ సూర్య స్కూల్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ స్కూల్ కరస్పాండెంట్ భార్గవరాంను దుష్యాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం భార్గవరాం మాట్లాడుతూ కరోనా కారణంగా విద్యాభ్యాసం కుంటుపడిందని, వెంటనే ఉపాధ్యాయులు, విద్యార్థులకు యుద్ధ ప్రాతిపదికన కోవిడ్ వాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి స్కూల్ కరస్పాండెంట్ అక్బర్ సర్దార్, సూర్య స్కూల్ కరస్పాండెంట్ సురేష్, శ్రీ వివేక స్కూల్ కరస్పాండెంట్ వి.రాజశేఖర్, శ్రీ అనుజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ పి.కృష్ణారావు, లిటిల్ స్కాలర్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, మెర్సీ స్కూల్ కరస్పాండెంట్ మెర్సీ మేడం, త్రిబుల్ 'కె' స్కూల్ కరస్పాండెంట్ సత్యవాణి, వి.కె.వి స్కూల్ కరస్పాండెంట్ సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పదవులకు వన్నె తేవాలి: ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : కార్పొరేషన్ పదవులు పొందినవారు కష్టపడి పనిచేసి పార్టీకి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన స్థానిక 30 వ వార్డుకు చెందిన యతిరాజం నళిని జాన్ కుమార్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొప్పర్రు గ్రామానికిచెందిన పోలిశెట్టి గోపీనాథ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన పెదపాటి పెద్దిరాజులు శాసనసభ్యులు ముదునూరు ప్రసాదరాజును ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తమదైన గుర్తింపుతో పదవులకు వన్నెతెచ్చే విధంగా పనిచేయాలని ఈ సంధర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొంగ మురళీకృష్ణ, చాగంటి సత్యనారాయణ, కౌన్సిలర్ అడిదెల విజయశ్యామల, శరత్, ఆబోతు అర్ఫాన్, పోలిశెట్టి బాబా, పాకా భద్రం, నల్లి జేమ్స్, రావి బ్రహ్మాజీ, పాకా వెంకయ్య, ఇంజేటి రాబర్ట్, పీతల శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా నిబంధనలు కేవలం హిందూ పండుగలకేనా?

## :ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య



నరసాపురం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : వర్ధంతులు, జయంతులు, అభినందన సభలకు లేని కరోనా నిబంధనలు కేవలం వినాయకచవితికి మాత్రమే ఎందుకని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై సొంతపార్టీ నాయకులతోపాటు ప్రతిపక్ష నేతలు కుడా తీవ్ర అగ్రహంతో ఉన్నారని హిందూ పండగలువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడలేని ఆంక్షలు గుర్తకువస్తున్నాయని వినాయకచవితి పండగను ప్రభుత్వం ఇళ్లకే పరిమితంచేసి మండపాలువద్దు, ప్రసాదం వద్దని చెప్పడంపై ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య తీవ్రంగా ఖండించింది. బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ. వర్ధంతులు, జయంతులు, అభినందన సభలకు లేనిఅడ్డంకులు, కోవిడ్ నిబంధనలు కేవలం హిందూ పండుగలకుమాత్రమే ఎందుకని ప్రశ్నించారు. వినాయకచవితి ఖండాంతరాలు దాటి చేసేపండుగ అని హిందువులు చేసేపండుగలలో వినాయకచవితి అతిముఖ్యమైన పండగని భారతదేశానికి స్వాతంత్రం రాక ముందునుండి బయట మండపాలలో వినాయక విగ్రహప్రతిష్ఠ చేస్తున్నారని అలాంటి పండగను రాష్ట్ర ప్రభుత్వం కరోనా నిభందనలు పాటిస్తూ చేసుకోమని పిలుపు ఇవ్వడం మానేసి ఇంట్లోనే వినాయకచవితి చేసుకోమనటమేమిటని కొల్లూరు శ్రీనువాసుశర్మ విమర్శించారు. ఇతర మతాలకులేని ఆంక్షలు, కరోనా నిభందనలు. హిందూ మతముకు మాత్రమే ఎందుకని అయన నిలదీశారు. తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోకపోతే రాబోయేకాలంలో వైయస్సార్సీపి పార్టీకి గట్టిగా బుద్ధిచెప్పుతామని ఇప్పటికే వైసిపి ప్రభుత్వం తీరుపై బ్రాహ్మణ సామాజికవర్గంలో అసహనం పెరిగిందని రాబోయే రెండునెలలులో వైసిపి పార్టీ నుండి వేరే పార్టీలకి భారీగా వలసలు జరగుతాయని వినాయకచవితి విషయంలో ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని కొల్లూరు శ్రీనువాసు శర్మ డిమాండ్ చేసారు.

## ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డికి గజమాలతో సన్మానం



ఎమ్మిగనూరు, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 47 కార్పొరేషన్లకు 481 డైరెక్టర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మిగనూరు మండలం ఏనుగుబాల గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకుడు ఆర్. వినయకుమార్ రెడ్డికి ఏపీ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా, మండల పరిధిలోని గుడేకల్లు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.జయమ్మకు రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమపై నమ్మకం ఉంచి డైరెక్టర్ పదవులకు సిఫార్సు చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిలకు వారు ఈ సందర్భంగా ర్యాలీ గా వచ్చి గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘు గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ గారు, సోషల్ మీడియా అధ్యక్షులు సయ్యద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు



కావలి సెప్టెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి :సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులే విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతలని లైఫ్ లైన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మాలకొండ రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజావీధిలోని మినర్వా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థి లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాటికొండ నవీన్ మరియు మిత్ర బృందం ఉత్తమ ఉపాధ్యాయులు పార్ధ సారథి, హరనాథ్ రెడ్డి, మహేష్ కుమార్ లను సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ %ూ.ఖ%. యాసిన్ అధ్యక్షత వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కలికి శేషమ్మ మాట్లాడుతూ 26 సంవత్సరాల నుండి విధ్యార్థులకు మంచి భోధన, క్రమశిక్షణ అందిస్తున్న మా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమన్నారు. తాటికొండ నవీన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ రంగం నుండి ఉపాధ్యాయులకు మార్గదర్శులైనారని తెలిపారు. ఉపాధ్యాయులు నిజాయితీగా అంకితభావంతో పని చేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా సాఫ్ట్‌బాల్ సబ్‌జూనియర్స్‌కు ఘంటశాలలో క్యాంపు -సాఫ్ట్‌బాల్ ఆసోసియేషన్ చైర్మన్ నాగరాజు



**ఘంటశాల,** సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికైన సబ్‌జూనియర్స్ విద్యార్థిని, విద్యార్థులకు ఘంటశాల గ్రామంలో క్యాంప్ నిర్వహించటం జరుగుతుందనీ జిల్లా సాఫ్ట్‌బాల్ ఆసోసియేషన్ చైర్మన్ గూడవల్లి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మచిలీపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటలలో కృష్ణాజిల్లా

## రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం



నరసరావుపేట, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: గురు పూజోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం 11 గంటలకు నరసరావుపేట పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ నిరాశ్రయుల వసతి గృహమునందు పూనూరి కృష్ణకుమారి నిర్వహణలో ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించడం అయినది సన్మానం పొందిన వారిలో జుజ్జూరు నాగ సురేష్ కుమార్, వరప్రసాద్ ప్రసాద్, పెండ్యాల ప్రసాద్, షారోన్ ఉయ్యాల వెంకట రాంబాబు ఉన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గురువు లేనిదే ఎటువంటి విద్య అయినా రాదని తప్పనిసరిగా ఎంతటి వారైనా గురువు ద్వారానే విజ్ఞానాన్ని సంపాదిస్తారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు వీరాంజనేయులు, చేగు వెంకటేశ్వరరావు, వె ల్లంపల్లి కేశవరావు, బొగ్గరపు బ్రహ్మానందం, రావి క్రింది సుబ్బారావు, సౌజన్య, శంకర్ రెడ్డి, రమాదేవి, శ్యామల తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఏలూరు, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నాగం శివ ఆధ్వర్యంలో స్వర్గీయ భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ లెక్చరర్ గా ఎస్టి కళాశాలలో ఎంతో ప్రతిభావంతంగా విధులు నిర్వహించిన శ్రీ తురగా విజయ భాస్కర్ గారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంన్ని ఉద్దేశించి నాగ శివ మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయ దినోత్సవం గా ఎంతో నిబద్ధత కలిగి వేలాది మంది విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా తయారు చెయ్యడమే కాకుండా కరొణా సమయం లో సామాజిక స్పృహతో అనేక మందిని ప్రభావితం చేసి వ్యాక్సినేషన్ వేసుకునేలా చేసిన తు రగా భాస్కర్ గారు ఉపాధ్యాయ ఉపాధ్యాయుడిగానే కాకుండా సామాజిక సేవలో కూడా తన వంతు కర్తవ్యం నిర్వహించేందుకు గాను వారిని సత్కరించడం చాలా సంతోషకరం అని సత్కారానికి కోరగానే అంగీకరించిన విజయ్ భాస్కర్ దంపతులకు కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గాంధీ రాంబాబు, బర్మా లక్ష్మణరావు, భీమవరం సుబ్రహ్మణ్యం, నెక్కంటి వెంకటేశ్వరావు గారు, మారుబరిక శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## మథర్ థెరిస్సా వర్ధంతి



కావలి సెప్టెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి :మథర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ ఆధ్వర్యంలో ఐదు లాంతర్ల సెంటర్ వద్ద ఉన్న మథర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కర్నాటి సుబ్బారావు ,కార్యదర్శి సునీల్ ,గౌరవ అధ్యక్షులు పాదర్తి నాగరాజు ,గాధం శెట్టి వేణుగోపాల్ ,మనోహర్ ,గిరీష్ ,మని ,సురేష్ ,కృష్ణ ,గాధం శెట్టి కృష్ణ ,సురేష్ ,యక్కల సురేష్ ,రవి అర్చక సంఘ అధ్యక్షుడు శ్రీనివాస ఆచార్యులు పాల్గొన్నారు.

# మధర్ థెరిస్సా 24వ వర్ధంతి

కావలి సెప్టెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా,24వ వర్ధంతి సందర్భంగా .ఆదివారం మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం 25మంది దివ్యాంగులకు, మహబూబ్ బాష దాతృత్వముతో దుప్పట్లు పంపిణి చేయడమైనది, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఆల్బేనియా దేశంలో ఆగస్ట్ 26వతేది,1910సం లో జన్మించి,5వ తేదీ సెప్టెంబర్ 1997వసంలో స్వర్గస్తులయ్యారు,క్యాతలిక్ సన్యాసిగ ఉంటు, భారత దేశం పౌరసత్వం పొంది కలకత్తా పట్టణం, స్థావరంగ చేసుకొని ముఖ్యంగ, మురికి వాడలను ఎంచుకొని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేశారు ,ఎయిడ్స్, క్షయ,కుష్ఠ,వ్యాధి గ్రస్తులకు అనాధ ఆశ్రమములు, ఆహారకేంద్రములు, పాఠశాలలు ఏర్పాటు చేసి ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలకు అసరాగ నిలిచి వారిని అక్కున, చేర్చుకొని, వారి జీవితాల్లో వెలుగులు నింపారు,123దేశాల్లో 610 సంఘాల తొ,సేవలు, విశ్రుత పరచి ఉన్నారు, మదర్ థెరిస్సా, స్వర్గస్తు లైన కూడ మన మధ్య లేక పోయిన, సేవకులు ఇప్పటికి సేవలు అందిస్తున్నారు, ఆమహొన్నత వ్యక్తికి, పద్మశ్రీ, భారత రత్న, నోబెల్ శాంతి, నెహ్రు అవార్డులు లభించాయి, ప్రార్ధించే పెదవులు కన్న, సహాయం చేసే చేతులు మిన్న అనేవినాదం ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించి ఎంతో మంది సేవాభావంతొ సేవలు చేస్తున్నారు పై వర్ధంతి కార్యక్రమంలో, డాక్టర్ రమ్య, మానసిక వైద్యురాలు, జి.జి.హెచ్ నెల్లూరు సస్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, ఖాదర్ బాష, హేపీ



స్వచ్ఛేంద సంస్థ అధ్యక్షులు, గనిబాష్, విశ్వాశాంతి రమణయ్య,సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, సాయిప్రసాద్, దేవరకొండ విజయ్, నరేంద్ర నారాయణ, జరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## అబ్దుల్ అజీజ్ ను కలసిన బీసీ నాయకులు



కావలి, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని బిసి నాయకులు ఆదివారం నెల్లూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ నివాసంలో కలసి వినతిపత్రం అందజేశారు.వెనుకబడిన వర్గాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 20121 జనాభా లెక్కల ప్రకారం బిసి జనాభా ఎంత శాతం ఉన్నారో అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు.

## ప్రోబస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



వేటపాలెం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రోబస్ క్లబ్ అఫ్ వేటపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోబస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థులకు దిశ, దశ నిర్దేశనం చేసేది ఉపాధ్యాయులో నన్నారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి 'జ్ఞానం' అనే వెలుగును ప్రసాధించ గలిగిన శక్తి ఒక్క గురువుకు మాత్రమే ఉందని. కాలం మారిపోయినా విధ్యార్ధి వ్యక్తిత్వం ప్రభావితం చేయడంలో ఇప్పటికీ ఎప్పటికీ గురువు యొక్క ప్రాధాన్యత కొనసాగుతూనే ఉంటుందన్నారు. గురుశిష్యుల బంధం క్రమశిక్షణతో కూడి ఉంటే శిష్యుల ఎదుగుదల అనిర్వచనీయం అన్నారు. ఈ సందర్భంగా కొత్తపాలెంకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గవిని వెంకటేశ్వర్లుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డి ముసలయ్య, కోశాధికారి వలేటి సుబ్బారావు, జాయింట్ సెక్రెటరి ఎస్ఎం షరీఫ్, గొల్లపూడి సీతారాం, నాగమనోహర లోహియా, ఆర్. వి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, వి వి సుబ్బారావు, జి వెంకటేశ్వర్లు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## గంగానమ్మ తిరునాళ్ల లో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి




పొన్నూరు, సెప్టెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు మండల పరిధి పచ్చలతాడిపర్రు గ్రామంలో గ్రామ దేవత గంగాణమ్మ అమ్మవారికి ప్రతి ఏటా శ్రావణ మాసంలో తిరునాళ్ళ మహొూత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన అమ్మవారి తిరునాళ్ళ మహొూత్సవంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కు పూర్ణకుంభంతో కనకతప్పెట్ల నడుమ ఘనస్వాగతాలను పలికారు. గంగాణమ్మ అమ్మవారిని దర్శించుకుని తల్లి చల్లని దీవెనలు కరుణా కటాక్షాలు ప్రతిఒక్కరిపై ఉండాలని కాంక్షిస్తూ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిలారి రోశయ్య కు దుశాలువాలతో సత్కరించి ఆలయ మర్యాదనలను అందజేశారు. భక్తులు పొంగళ్ళ కుండలతో పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :పార్టీకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగినగుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొప్పర్తి వీరవెంకట సత్యనారాయణ ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పర్తి వీరవెంకట సత్యనారాయణ పార్టీకోసం ఆదినుండి ఎంతో కష్టపడి పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషిచేశారని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించుకుని ఆయా పదవులతో వారిని సత్కరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పగించిన బాధ్యతను సమగ్రంగా నిర్వర్తించి అటు ప్రభుత్వానికి, ఇటుపార్టీకి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తిరుమా ని ఏడుకొండలు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ఎంపీపీ అభ్యర్థి పేరిచర్ల విజయ నరసింహ రాజు, గ్రామసర్పంచ్ ఓడుగు ముత్యాలరావు, చిన్నమిల్లి నాగన్న, చలంకూరి సత్యనారాయణమూర్తి, శివ హనుమంతు, ప్రసాద్, కొప్పర్తి జనార్ధన్ , కొప్పర్తి సూర్యనారాయణ, కొప్పినీడి రత్తయ్య, జవ్వాది సత్తిబాబు జవ్వాది గణేష్, కోడే యుగంధర్, జలాలుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు వాలంటరీ వ్యవస్థ అద్భుతం: బందెల కిరణ్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ఏపీ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అద్దం పడుతూ గ్రామ వార్డు వాలేంటరీ వ్యవస్థ పనిచేస్తుంది అని చెప్పడానికి గర్వంగా ఉంది అని వికలాంగుల హక్కులు సాధన సమితి జాతీయ అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు.కర్నూలు జిల్లా శ్రీశైలం మండలం నందు కిరణ్ రాజ్ ఫెంక్షన్ నమోదు కాగా కొన్ని ఇబ్బంది కరమైన పరిస్థితులలో గడచిన ఆగస్టు నెలలో పెన్షన్ తీసుకోలేదు తిరిగి మరలా ఈనెల సెప్టెంబర్ పెన్షన్ 3.వ తేదీ లోపు తీసుకోకపోతే పెన్షన్ పోతుందేమో అని ఆందోళన చెంది అక్కడి వాలంటరిని ఫోన్ ద్వారా సంప్రదించగా అతను వెంటనే స్పందించి ఈరోజు అనగా సెప్టెంబర్ 5.వ తేదీ ఆదివారం నాడు కర్నూలు జిల్లా శ్రీశైల మండలం సుండిపెంట గ్రామం 3.వార్డు వాలేంటరీ యూసఫ్ ఎంతో శ్రమను భరించి సుమారు 300.కిలోమీటర్లు ప్రయాణం చేసి కృష్ణా జిల్లా విజయవాడ వెళ్లి అత్యవసర దివ్యాంగుల భరోసా పెన్షన్ 3000.రూ అందించారు ఈసందర్భంగా కిరణ్ రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న చిన్న చిన్న పొరపాటులకు ప్రభుత్వాన్ని నిందించడం కరెక్ట్ కాదు. ప్రతి నెల 1.వ తేదీ నుండి 5.వ తేదీ లోపు వాలంటీర్లు వారి వారి ఫరిధిలోని వృద్దాప్య వికలాంగ ఆసరా పెన్షన్ అందిస్తున్నారని ఏ ఒక్కరు అధైర్య పడవద్దు ఒక వేళ మీ పెంక్షన్ ఏదైనా చిన్న ఇబ్బంది వలన తొలగింప బడితే కంగారు పడకుండా మీ దగ్గరగా ఉన్న వార్డు సచివాలయ సిబ్బంది దృష్టిలో తీసుకు వెలితే వారు వెంటనే పరిశీలన చేసి కోల్పోయిన పెన్షన్ తిరిగి పునరిద్ధిస్తారు అని తెలిపారు.నా పరిస్థితి గమనించి శ్రీశైలం నుండి ఇంత దూరం వచ్చి ఇ కె వై సి చేసి కోల్పోయిన పెన్షన్ తిరిగి మరలా అందించినందుకు యూసుఫ్ గారికి ధన్యవాదాలు తెలియ చేశారు.

## కొండముది లో పోలేరమ్మ కొలుపులు



పొన్నూరు, సెప్టెంబర్5 ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు మండల పరిధి కొండముది గ్రామంలో ఆదివారం కొండ మూది శ్రీపోలేరమ్మ తల్లి కొలుపులు ఘనంగా జరిగాయి. ఈ కొలుపులలొ వైసీపీ నాయకుడు వెంకటేశ్వర భవన్ అధినేత అంబటి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొని శ్రీ పోలేరమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ముగింపు వారం కావడం తో కొండముది గ్రామం ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొని నైవేద్యాలు సమర్పించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసం చివరి వారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## విఠలాక్షేశ్వరరావుకు భారత్ టాలెంట్స్ విద్యశ్రీ అవార్డు



వేటపాలెం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని పందిళ్లపల్లి కొత్త నగర్ కు చెందిన కొలుకుల విఠలాక్షేశ్వరరావు కు భారత్ టాలెంట్స్ విద్య శ్రీ అవార్డు(అంతర్జీయ అవార్డు) పొందినట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తూ గత 15 సంవత్సరాలు గా విద్యార్థులకు మెరుగైన విద్యాభోదన చేయుచూ, శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిశోధనలు చేయుచూ పరిశోదన పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్ నందు ముద్రిత మయినట్లు ఆయన తెలిపారు. డా. సర్వేపల్లి రాధకృష్ణన్ 133వ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో భాగంగా ఆన్ లైన్ జూమ్ మీటింగ్ కార్యక్రమం ద్వారా వర్చువల్ పద్ధతిలో ఈ యొక్క పురస్కారం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రతినిధి పదాల మెకట కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారని చెప్పారు. అమెరికా, డెన్మార్క్ కు చెందిన బారత్ టాలెంట్స్ అసోసియేషన్ ఆన్ లైన్ జూమ్ మీటింగ్ ద్వారా ఈ ఎంపిక నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సన్నిహితులు స్థానికులు విఠలాక్షేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.



## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మత్స్యకార నాయకులు

నరసాపురం, సెప్టెంబర్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): నరసాపురం మండలం బియ్యపుతిప్ప గ్రామంవద్ద నిర్మించనున్న ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి రూ. 430 కోట్లు నిధులు మంజూరుచేయించిన శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజుకు ఆదివారం ఆప్కాబ్ మాజీ చైర్మన్ అంద్రాజు చల్లారావు నివాసంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ మత్స్యకార నాయకులు, పెద్దలు తమ కృతజ్ఞతలు తెలియజేసారు. బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ నిర్మించడంవలన మత్సకారులకు చాలా ఉపయోగకరమని ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వలన తీరప్రాంత మత్స్యకారుల జీవితాల్లో స్థితిగతులు మారనున్నాయని దీని నిర్మాణానికి కృషిచేసిన శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజుకు ఈ సంధర్భంగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బర్రి శంకర్, చాగంటి సత్యనారాయణ, దొంగ మురళి, రేవు రాంబాబు, అంద్రాజు చల్లారావు, దేశింశెట్టి సురేష్, వెన్నా మురళి, తిరుమాని శ్రీను, తిరుమాని కృష్ణంరాజు, ముద్దాల సురేష్, కౌరు నాగరాజు, కొపనాతి సుబ్బారావు, తిరుమాని శ్రీను, మాధవ, కొపనాతి చిన్న, కొపనాతి బాబూరావు, కడలి రాంబాబు, వల్లభుని శేఖర్, కడలి ఆదినారాయణ, కడలి శ్రీను, జీవిఆర్, కౌరు రామాంజనేయులు, కొపనాతి దుర్గారావు, చెన్ను కిషోర్, దేవిరెడ్డి బాబీ, కోలపర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సొసైటీల బకాయిలు ఆప్కో చెల్లించాలి - కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య



**ఘంటశాల,** సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: చేనేత సొసైటీలకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి చేనేతలను ఆదుకోవాలనీ కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య ప్రభుత్వాన్ని ఆదివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరింఆచాలన్నారు. అలాగే కొత్తగా తయారైన సరుకును తీయాలన్నారు. అలాగే కరోనా విపత్తు కారణంగా మాస్టర్ వీవర్స్ చేనేత కార్మికులకు పని కల్పించటం లేదనీ, సరుకును తీసి ఈ బకాయిలు వెంటనే చెల్లిస్తే చేనేత రంగానికి చేయూతనిచ్చిన వారౌతారన్నారు. కరోనా విపత్తు కారణంగా మిల్లర్స్ నూలు రేట్లు విపరీతంగా పెంచటంలో నూలు కొనలేక చీరలు రేట్లు ఎక్కువుగా ఉండటంతో మాస్టర్ వీవర్స్ చేనేతలకు పనికల్పించలేకపోతున్నారనీ ఆవేదన చెందారు. వెంటనే ఈ నూలు ధరలు పున:సమీక్ష చేసి చేనేత రంగాన్ని ఆదుకోవాలనీ కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కోదాటి నాగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## దాతల దాతృత్వాన్ని సద్వినియోగ పర్చుకోండి: ఇన్చార్జి యం.ఈ.ఓ. శివశంకరరావు



ఘంటశాల, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: దాతల దాతృత్వంతో విద్యార్థులు ఉన్న శిఖంరాలం అధిరోహించాలనీ ఇన్చార్జి యం.ఈ.ఓ యన్. శివశంకర్రావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటశాల ప్రాధమిక పాఠశాల (కొత్తరాజా ) నందు శ్రీ సత్యసాయి సేవా సమితి వారు అందించి భోజనం ప్లేట్లు ప్రధానోపాధ్యాయులు జాస్తి శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఇన్చార్జి యం.ఈ.ఓ. చేతుల మీదుగా అందించారు. ఇన్చార్జి యం.ఈ.ఓ. మాట్లాడుతూ " ప్రార్ధించే పెదవుల కన్నా - సాయం చేసే చేతుల మీన్నా " అని మథర్ థెరీస్సా అన్నారు. అలాగే విద్యార్థి దశ నుంచి సేవా గుణం అలమర్చుకోవాలన్నారు. విద్యార్థి స్థాయి నుంచి ఉన్నత శిఖాలు అధిరోహించిన ప్రతి విద్యార్ధి తమ కంటే పేదవారికి సహాయం చేయాలనీ ఇన్చార్జి యం.ఈ.ఓ. శివశంకరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పోలన ప్రసాద్, దోనేపూడి ఆహొూబలరాం, జానికి దంపతులు, ఉపాధ్యాయులు ఐనపూడి సాయిజ్యోతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



పొన్నూరు, సెప్టెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణ 8 వ వార్డు క్యాబిన్ పేట కు చెందిన ఈపూరి లక్ష్మి , వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ కుమార్తె అయిన బోడుగు పుష్పలత తన భర్త తో మనస్పదలు వచ్చి గత 5 నెలలు గా పుట్టినిల్లు క్యాబిన్ పేటలో ఉంటుంది. గత నెల 9వ తేది తెల్లవారు జాము 5 గం:లకు నిద్రలేచి చూసే సరికి కుమార్తె పుష్పలత కనిపించకపోవడంతో బంధువులను విచారించి చుట్టుపక్కల గ్రామాలు వెతికి ఫలితం లేకపోవడంతో ఆదివారం పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. %వా.×వాని.ఝుంప్రవవఎ% కేసు నమోదు చేసి దర్యాప్తు ఏం చేస్తున్నారు.

# మహారాష్ట్రలో బీజేపీ వర్సెస్ శివసేన




ముంబై,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: సైద్ధాంతికంగా బిజెపికి సన్నిహితంగా ఉండే రాజకీయ పార్టీ అంటే శివసేన అని మాత్రమే చెప్పాలి. సుదీర్ఘకాలం రాజకీయ పొత్తు ఏర్పాటు చేసుకున్న పార్టీ కూడా అదే. అయితే నేడు రెండు పార్టీల మధ్య తరచూ విభేదాలు తీవ్రతరం అవుతూ ఉండడం, ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం గమనిస్తే అసలేమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రెండు పార్టీలు కూడా నేడు సైద్ధాంతిక భూమికను వదిలి వేసి, అధికార రాజకీయాలలో మునిగి తేలడమే అందుకు ప్రధాన కారణంగా భావించవలసి ఉంటుంది. కాంగ్రెస్‌కు కులం,-ప్రాంతం ఆధారంగా ఏర్పడిన ప్రాంతీయ పార్టీలకు ఉన్నతమైన సైద్ధాంతిక భూమిక ఉంటుందని ఎవ్వరూ ఆశించరు. కానీ నిజాయతీకి, సైద్ధాంతిక నిబద్ధతకు బద్ధులైనవారు దారి తప్పితే మాత్రం ప్రజలు సహించలేరని ఈ రెండు పార్టీలు కూడా గ్రహించాలి. అందుకు ఉదాహరణ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్. 1970 తర్వాత భావాత్మక అంశాలు లేకుండా, కేవలం తన పాలన ఆధారంగా ఎన్నికలలో గెలుపొంది, తిరిగి అధికారంలో వచ్చింది ఆయన మాత్రమే అని చెప్పవచ్చు. అయినప్పటికీ ఆయన ఒక్కసారి కూడా ప్రత్యక్ష ఎన్నికలలో గెలుపొందలేకపోయారు. 2009లో ఒకేసారి పోటీ చేసి ఓటమి చెందారు. ఆర్థిక సంస్కరణల కారణంగా ఎక్కువగా ప్రయోజనం పొందిన మధ్య తరగతి వర్గం, ఉద్యోగ వర్గంతో పాటుగా సిక్కులు ఎక్కువగా ఉంటె న్యూఢిల్లీ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. ఆయన గెలుపు సునాయాసం అని అందరు భావించారు. అయితే ఎన్నికల సందర్భంగా 1984లో జరిగిన సిక్కుల ఊచకోత గురించిన ప్రశ్న రాగా 'దానితో కాంగ్రెస్‌కు సంబంధం లేదు. అదంతా బిజెపి కుట్ర' అంటూ ఒక సాధారణ రాజకీయవేత్త వలే మాట్లాడారు. పోలింగ్ రోజున సిక్కులు ఎక్కువగా క్యూలలో నిలబడి ఓటు వేయడంతో తన కోసమే అని సింగ్ భావించారు. కానీ ఆశ్చర్యకరంగా ఓటమి చెందారు. ఎందుకంటె ఆ విధమైన 'రాజకీయ ప్రకటన'ను మరే నాయకుడు చేసినా జనం పట్టించుకొనేవారు కాదు. కానీ మన్మోహన్ సింగ్ వంటి నేత నుండి అటువంటి 'పచ్చి అబద్ధాలు' వస్తాయని ఊహించ లేదు. పైగా ఢిల్లీ ప్రజలకు వాస్తవాలు తెలుసు. దానితో ఆగ్రహంతో సిక్కులు ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేశారు. కేంద్ర మంత్రి నారాయణ రాణేను మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేయడం శివసేన, బిజెపిల మధ్య పెరుగుతున్న దూరాన్ని వెల్లడి చేస్తుంది. కొద్దీ రోజుల క్రితం శివసేన, బిజెపి కలసి త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే ఊహాగానాలు బయలుదేరడం గమనార్హం. ఆ విధంగా రెండు పార్టీల మధ్య సంబంధాలు ఎందుకు చెడిపోయాయి? ఈ రెండు పార్టీల మధ్య దూరం పెరగడానికి ఆ పార్టీ పట్ల బిజెపి నాయకత్వం అనుసరించిన వైఖరే కారణం అని చెప్పవచ్చు. 2013లో ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఎవరిని ప్రకటించాలి అని చర్చలు జరుగుతున్న సమయంలో శివసేన సుష్మా స్వరాజ్ పేరును ప్రతిపాదించింది. దానితో ప్రధాని పదవి చేపట్టిన తర్వాత నరేంద్ర మోడీ ఎన్‌సిపి అధినేత శరద్ పవర్‌తో స్నేహం చేస్తూ వచ్చారు. ఆయన స్వయంగా ఆయన నియోజకవర్గం పర్యటనకు వెళ్లి, ఆయన ఇంట్లో ఒక రాత్రి గడిపారు. బహుశా మరే బిజెపి నేత ఇంట్లో కూడా ఆయన ఒక రాత్రి ఉన్న దాఖలాలు లేవు. 2014లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో శివసేన, బిజెపి విడివిడిగా పోటీ చేశాయి. అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిన బిజెపికి బయట నుండి మద్దతు ఇవ్వడానికి ఎన్‌సిపి ముందుకు వచ్చింది. అయితే ఆర్ఎస్ఎస్ పెద్దలు జోక్యం చేసుకోవడంతో శివసేనతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వచ్చింది. అయినా శివసేనకు కీలకమైన మంత్రిత్వ శాఖలు ఇవ్వలేదు. అంతకు ముందు 2014లో ఎన్‌డిఎలో భాగస్వామి అయిన శివసేనకు చెందిన రాజ్యసభ సభ్యుడు సురేష్ ప్రభును రాజ్యసభకు రాజీనామా చేయించి, తమ పార్టీ సభ్యునిగా కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడంతో తొలిసారి రెండు పార్టీల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. అన్ని అవమానాలను భరిస్తూనే శివసేన ఎన్‌డిఎలో కొనసాగుతూ వచ్చింది. ఈ పూర్వరంగంలో తమకు ముఖ్యమంత్రి పదవిపై హామీ ఇవ్వని పక్షంలో ఒంటరిగా పోటీ చేస్తాం అంటూ 2019లో శివసేన మంకుపట్టు పట్టింది. ఆ సమయంలో హోమ్ మంత్రి అమిత్ షా స్వయంగా ఉద్ధవ్ థాకరే ఇంటికి వెళ్లి, కలసి పోటీ చేసే విధంగా ఒప్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పదవి విషయమై అమిత్ షా హామీ ఇచ్చారని ఆ తర్వాత శివసేన నాయకులు చెబుతూ వచ్చారు. ఈ విషయమై అమిత్ షా చాలా కాలం మౌనం వహించారు. ఎన్నికల అనంతరం బిజెపి కేంద్ర నాయకత్వం తమతో మాట్లాడితే గాని ప్రభుత్వంలో చేరమని శివసేన భీష్మించుకుని కూర్చింది. ఆ పార్టీ నాయకత్వంతో మాట్లాడే ప్రయత్నం చేయకుండా, శరద్ పవర్ మేనల్లుడు అజిత్ పవర్‌తో చేతులు కలిపి, అర్ధరాత్రి గవర్నర్‌తో మంత్రాంగం జరిపి, తెల్లవారు జామున ప్రభుత్వం ఏర్పాటు చేసి బిజెపి అల్లరిపాలయింది. శివసేన భీష్మించుకుని కూర్చుంది. ఆ పార్టీ నాయకత్వంతో మాట్లాడే ప్రయత్నం చేయకుండా, శరద్ పవర్ మేనల్లుడు అజిత్ పవర్‌తో చేతులు కలిపి, అర్ధరాత్రి గవర్నర్‌తో మంత్రాంగం జరిపి, తెల్లవారు జామున ప్రభుత్వం ఏర్పాటు చేసి బిజెపి అల్లరిపాలయింది. శివసేనకు సిఎం పదవి ఇవ్వడానికి అమిత్ షా సిద్ధపడినా, ప్రధాని అడ్డు తగిలారనే కథనాలు ఈ సందర్భంగా వచ్చాయి. ఈ సమయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన శరద్ పవర్ అటు కాంగ్రెస్‌ను, ఇటు శివసేనను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. ఉద్ధవ్ థాకరే స్వయంగా ఏనాడు అధికారం పట్ల, రాజకీయాలపట్ల ఆసక్తి చూపలేదు. పరిస్థితుల కారణంగా మొదట్లో తండ్రి నుండి పార్టీ నాయకత్వం, ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవి చేపట్టవలసి వచ్చింది. కాంగ్రెస్‌తో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆయన ప్రధాని మోడీతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారు. శరద్ పవర్ కు సహితం మంచి సంబంధాలు ఉండడంతో కాంగ్రెస్ ఇబ్బంది పడుతూ వస్తున్నది. 2024 ఎన్నికల నాటికి కొత్త పార్టీల మద్దతు అవసరం కాగలదనే ఉద్దేశంతో ప్రధాని సహితం శివసేన పట్ల తన ధోరణి మార్చుకొంటూ వచ్చిన్నట్లు కనిపిస్తున్నది. కేంద్ర మంత్రివర్గంలో శివసేనను ఆహ్వానిస్తున్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. ఇటువంటి సమయంలో ఇటీవల జరిగిన కేంద్ర మంత్రివర్గ విస్తరణలో మాజీ శివసైనికుడు నారాయణ రాణేకు మంత్రి పదవి ఇవ్వడం రెండు పార్టీల మధ్య అగ్నికి ఆజ్యం పోసిన్నట్లు అయింది. బిజెపిలోని పలువురు సీనియర్ నేతలను కాదని అమిత్ షా స్వయంగా చొరవ తీసుకొని రాణేకు మంత్రి పదవి ఇప్పించారనే ప్రచారం జరుగుతున్నది. గతంలో శివసేన ముఖ్యమంత్రిగా పనిచేసిన రాణే సుదీర్ఘకాలం ఆ పార్టీలో కింది స్థాయి నుండి పనిచేశారు. 2003లో ఉద్ధవ్‌ను పార్టీ 'కార్యనిర్వాహక అధ్యక్షుడు'గా ప్రకటించడం ద్వారా తన 'రాజకీయ వారసుడు'గా బాలథాకరే సంకేతం ఇవ్వడాన్ని రాణే సవాల్ చేశారు. ఆ పరిణామాలతో 2005లో పార్టీ నుండి బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినా ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడంతో 2017లో ఆ పార్టీని విడిచి, సొంత పార్టీ పెట్టుకొని, ఫలితం లేక మరుసటి సంవత్సరం బిజెపిలో చేరారు. కొంకణ్ ప్రాంతంలో కొంత మేరకు బలం గల రాణే ఉనికి శివసేనకు నచ్చదని తెలిసి కూడా మంత్రివర్గంలోకి తీసుకోవడం ఒక విధంగా రెచ్చగొట్టడమే కాగలదు. పైగా నాలుగు దశాబ్దాలకు పైగా ముంబై మేయర్ పదవిలో ఉంటున్న శివసేనను వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో గద్దె దించి, తాము ఆక్రమించాలని వ్యూహాత్మకంగా అమిత్ షా రాణేను రంగంలోకి దించినట్లు కనిపిస్తున్నది. ఆ ఊపులోనే ముఖ్యమంత్రి పట్ల అనుచిత వాఖ్యలు చేసి కేంద్ర మంత్రి అభాసుపాలయ్యారు. రాణేను అరెస్ట్ చేసిన్నప్పుడు బిజెపి వర్గాల నుండి భిన్న స్వరాలు వినిపించడం గమనార్హం. ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం, ఆయన ఇటువంటి వివాదాలలో చిక్కుకోవడం పట్ల స్వయంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు తన విముఖతను పరోక్షంగా వ్యక్తం చేశాడు. మహారాష్ట్రకు చెందిన మరో సీనియర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహితం మౌనంగా ఉండడం గమనార్హం. ఒక విధంగా వీధి పోరాటాలకు పేరొందిన శివసేన సైనికులకు అధికారం వచ్చాక మౌనంగా ఉండడం ఇబ్బందికరంగానే ఉంది. ఇప్పుడు రాణే పేరుతో వీధులలోకి వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పడిన సానుభూతిని ముంబై కార్పొరేషన్ ఎన్నికలలో సానుకూలంగా మార్చుకొనే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా శివసేన ఆధిపత్యం, ఆ పార్టీ తీరు తెన్నుల పట్ల విముఖంగా ఉండే బిజెపి కార్యకర్తలు సైద్ధాంతికంగా మాత్రం ఆ పార్టీతో స్వరం కలపడానికి మాత్రం వెనుకాడరు

# బీజేపీలోకి అళగిరి...

చెన్నై,సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: తమిళనాడులో ఇటీవలే ఎన్నికలు ముగిశాయి. డీఎంకే అత్యధిక స్థానాలతో విజయం సాధించింది. స్టాలిన్ ముఖ్యమంత్రిగా సక్సెస్ అవుతున్నారు. మరోవైపు అన్నాడీఎంకేలో నాయకత్వ సమస్య మరింత ఎక్కువయింది. ఈ నేపథ్యంలో బీజేపీ తమిళనాడుపై మరింత దృష్టి పెట్టింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో విజయం సాధించడంతో ఈ రాష్ట్రంలో కాలు మోపేందుకు అవకాశాలున్నాయని భావిస్తుంది.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న అన్నాడీఎంకే తమకు మిత్ర పక్షంగా ఉన్నప్పటికీ ఫలితం లేదని బీజేపీ గ్రహించింది. అధికార డీఎంకే పై అన్నాడీఎంకే నేతలు చేసే ఆరోపణలకు విలువ ఉండదు. అంతేకాకుండా భవిష్యత్ లో వివిధ అవినీతి కేసుల్లో అన్నాడీఎంకే నేతలను స్టాలిన్ ఇరికించే అవకాశముంది. అంతేకాకుండా అత్యధిక పార్లమెంటు స్థానాలు డీఎంకే కు ఉన్నాయి. భవిష్యత్ లో రాజ్యసభ స్థానాలు కూడా అధికంగా దానికే వస్తాయి.స్టాలిన్ కాంగ్రెస్ కు నమ్మకమైన మిత్రుడుగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా పాలన విషయంలోనూ స్టాలిన్ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. ఇది బీజేపీకి రుచించడం లేదు. స్టాలిన్ ను రాష్ట్రంలోనే కట్టడి చేయాలని నిర్ణయానికి బీజేపీ వచ్చినట్లు తెలిసింది. అదే కుటుంబం నుంచి స్టాలిన్ కు చెక్ పెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తుంది. అందులో భాగంగా కరుణానిధి మరో కుమారుడు ఆళగిరిని పార్టీలోకి తీసుకురావాలని బీజేపీ ప్లాన్ గా ఉంది.ఆళగిరి కరుణానిధి కుమారుడిగా బలమైన క్యాడర్ ఉంది. అంతేకాకుండా స్టాలిన్ ఆళగిరిని పూర్తిగా దూరం పెట్టారు. దీంతో ఆళగిరి చేతనే చెక్ పెట్టాలన్నది బీజేపీ ఆలోచన. ఆళగిరి చేత స్టాలిన్ ప్రభుత్వంపై విమర్శలు చేయిస్తే దానికి కొంత నమ్మకం ఉంటుంది. ప్రజలు కూడా విశ్వసిస్తారు. అందుకే త్వరలోనే ఆళగిరికి బీజేపీ కాషాయ కండువా కప్పేందుకు సిద్ధమయింది. అవసరమయితే ఆయనకు పదవి కూడా ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తం మీద స్టాలిన్ కు చెక్ పెట్టేందుకు తమిళనాడులో ఆళగిరిని రంగంలోకి దించాలన్న బీజేపీ ప్రయత్నం ఏమేరకు ఫలిస్తుందో చూడాలి.

## 27న భారత్ బంద్: కిసాన్ మహా పంచాయత్ పిలుపు



ముజఫర్‌నగర్: ఈనెల 27న 'భారత్ బంద్'కు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపునిచ్చింది. సాగు చట్టాలకు వ్యతిరేకంగా సాగిస్తున్న రైతు ఆందోళనలకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) సారథ్యం వహిస్తోంది. ఎస్‌కేఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇంటర్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఆదివారంనాడు జరిగిన కిసాన్ మహా పంచాయత్‌లో రైతు నేతలు భారత్ బంద్ పిలుపునిచ్చారు. పంజాబ్, హర్యానా, మహారాష్ట్రతో సహా 15 రాష్ట్రాలకు చెందిన 300కు పైగా యూనియన్ల రైతులు పెద్దఎత్తున హాజరై సంఘీభావం చాటారు.ఈ సందర్భంగా రైతు నేతలు మాట్లాడుతూ, సాగు చట్టాలను అతి కొద్ది మంది రైతులే వ్యతిరేకిస్తున్నారని కేంద్రం చెబుతోందని, ఇవాళ హాజరైన అశేష జనవాహినిని కేంద్రం చూస్తే 'ఎంత కొద్దిమందో' అవగతమవుతుందని పేర్కొన్నారు. పార్లమెంటులో కూర్చునే వాళ్లకు వినపడేలా రైతు వాణిని బలంగా వినిపించాలని మహాపంచాయత్‌కు హాజరైన అశేష జనవాహినికి నేతలు దిశానిర్దేశం చేసారు. కులమతాలు, రాష్ట్రాలు, వర్గాలు, చిన్న వ్యాపారులు అనే తేడా లేకుండా సమాజంలోని అన్ని వర్గాల వారూ మహాపంచాయత్‌కు హాజరైన విషయం పాలకులు గ్రహించాలన్నారు.దీనికి ముందు కిసాన్ మహా పంచాయత్ ఒక ప్రకటనలో రైతులు, రైతు కూలీలు, రైతు ఉద్యమ మద్దతుదారుల శక్తి ఏపాటిదో మోదీ, యోగి ప్రభుత్వాలు ఈరోజు తెలుసుకోబోతున్నాయని పేర్కొంది. గత తొమ్మిది నెలల్లో జరిపిన ఆందోళనల్లో ఇది అతిపెద్ద ఈవెంట్ అని తెలిపింది. తమ డిమాండ్లను ఆమోదించని పక్షంలో 2022 ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా రైతు నేతలు ప్రచారం చేస్తారని, 2024 లోక్‌సభ ఎన్నికల వరకూ కూడా తమ ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించింది.

# గుది బండగా మారుతున్న గ్యాస్ బండ




న్యూఢిల్లీ, సెప్టెంబరు 05, ప్రజాపాలన ప్రతినిధి: సామాన్యులకు షాక్ మీద షాక్ తగులుతోంది. ఓవైపు పెట్రోల్, డీజిల్ ధరలు... మరోవైపు గ్యాస్ సిలిండర్ ధరలుపోటాపోటీగా పెరుగుతున్నాయి. గ్యాస్ సిలిండర్ ధర మరోసారి పెరిగింది. గ్యాస్ సిలిండర్ ధర రూ.1,000 వైపు పరుగులు తీస్తోంది. 15 రోజుల గ్యాప్‌లో గ్యాస్ సిలిండర్ ధర మళ్లీ పెరిగింది. ఆగస్ట్ రెండో వారం తర్వాత గ్యాస్ సిలిండర్ ధర రూ.25 పెరిగిన సంగతి తెలిసిందే. వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గ్యాస్ కంపెనీలు ప్రతి నెల ఎంతో కొంత పెంచడంతో సామాన్యుడికి నడ్డి విరిచినట్లవుతుంది. ఒక వైపు నిత్యవసర సరుకులతో ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజలు.. పెట్రోల్, డీజిల్ ధరలతో మరింత భారం పడుతోంది. ఇక సిలిండర్ ధరలు కూడా పెరుగుతుండటంతో మరింత భారం మోపుతున్నట్లవుతుంది. ఈ కారణంగా పేదలు స్టౌమ్‌పై వంట చేసుకునేందుకు ఇబ్బందిగా మారిపోతుంది. గత ఏడాదిలో దేశీయ గ్యాస్ సిలిండర్ ధఱ రూ.265కు పెరిగింది. ఆగస్టు 17న సిలిండర్ ధరపై రూ.25 పెరిగింది. దీంతో 14.2 కిలోల సబ్సిడీ లేని గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ. 859.50, ముంబైలో రూ .859.50, కోల్‌కతాలో రూ .886, చెన్నైలో రూ .875.50. సరిగ్గా ఒక సంవత్సరం కిందట ఆగస్టు 1, 2020 న ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ .594 ఉండగా, కోల్‌కతాలో రూ .621, ముంబైలో రూ .594 మరియు చెన్నైలో రూ .610.50 ఉంది.ఈ ఏడాది గత ఎనిమిది నెలల్లో గ్యాస్ సిలిండర్ల ధర రూ .165 పెరిగింది. 31 డిసెంబర్ 2020 నాటికి గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ. 694 ఉండగా, కోల్‌కతాలో రూ. 720.50, ముంబైలో రూ. 694 మరియు చెన్నైలో రూ .710. కరోనా సమయంలో ప్రభుత్వం సబ్సిడీని గణనీయంగా తగ్గించింది. ధర చాలా పెరగడానికి కారణం ఇదే. ప్రస్తుతం, కొన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే సబ్సిడీ ప్రయోజనం అందుబాటులో ఉంది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఒఖఉ గ్యాస్ సిలిండర్‌లపై 29 వేల 627 కోట్ల రూపాయలను సబ్సిడీగా ఇచ్చింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ. 25,520 కోట్లకు తగ్గింది, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ .12,480 కోట్లు సబ్సిడీగా ప్రకటించబడింది.గ్యాస్ సిలిండర్ల ధర పెరుగుతున్న తీరును చూస్తే, ఉజ్వల పథకం ప్రయోజనం అసంపూర్తిగా ఉంటుందని కొందరు చెబుతున్నారు. ఈ పథకం మొదటి దశలో, 8.03 కోట్ల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, ప్రభుత్వం 1 కోటి ఉచిత కనెక్షన్లను పంపిణీ చేస్తుంది. ఉజ్వల స్కీమ్ 2.0 ని ఆగస్టు 10 న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రతి నెల 1వ తేదీన చమురు సంస్థలు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను సవరిస్తూ ఉంటాయి. ఆగస్టు 1న వాణిజ్య సిలిండర్ ధరపై మాత్రమే పెరుగగా, 14.2 కిలోల సిలిండర్ ధరలో మార్పులు చేయలేదు. కానీ ఆగస్టు 17న మాత్రం మళ్లీ ధరలను పెంచాయి చమురు సంస్థలు.తాజాగా గ్యాస్ సిలిండర్ ధరను మరో రూ.25 పెంచాయి ఆయిల్ కంపెనీలు. నిన్నటివరకు హైదరాబాద్‌లో గ్యాస్ సిలిండర్ ధర రూ.912 ఉండేది. ఇప్పుడు గ్యాస్ సిలిండర్ కావాలంటే రూ.937 చెల్లించాలి. హైదరాబాద్‌లో గ్యాస్ సిలిండర్ ధర రూ.1,000 కి చేరుకోవడానికి ఇంకో రూ.63 పెరిగితే చాలు. ఇక న్యూఢిల్లీలో గ్యాస్ సిలిండర్ ధర రూ.884.50 కి చేరుకుంది. డొమెస్టిక్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర మాత్రమే కాదు... కమర్షియల్ సిలిండర్ ధర కూడా పెరిగింది. 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ.75 పెరగింది. దీంతో హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,872 కి చేరుకుంది. ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1693. కొన్ని నెలలుగా గ్యాస్ సిలిండర్ ధరలు వరుసగా పెరుగుతున్నాయి. కొన్ని రోజులు గ్యాప్ ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ ధర పెంచుతున్నాయి ఆయిల్ కంపెనీలు. ఒకే నెలలో రెండుసార్లు గ్యాస్ సిలిండర్ ధర పెంచిన సందర్భాలు ఉన్నాయి. ఆయిల్ కంపెనీలు ప్రతీ నెల ఒకటో తేదీన, రెండో వారం తర్వాత గ్యాస్ సిలిండర్ ధరల్ని సవరిస్తుంటాయి. ఆగస్ట్ 1న సిలిండర్ ధరలు పెంచలేదు. కానీ ఆగస్ట్ రెండోవారంలో సిలిండర్ ధర రూ.25 పెరిగింది,ఇక గతంలో పెరిగిన సిలిండర్ ధరల వివరాలు చూస్తే ఫిబ్రవరి 1న రూ.25, ఫిబ్రవరి 15న రూ.50, ఫిబ్రవరి 25న రూ.25, మార్చిలో రూ.25 చొప్పున సిలిండర్ ధర పెరిగింది. ఏప్రిల్‌లో గ్యాస్ సిలిండర్ ధర రూ.10 తగ్గింది. జూలైలో రూ.25.5, ఆగస్టులో రూ.25 చొప్పున పెరిగింది.

## మహేష్ తో ష్రాఫ్ బోయ్.. ఈ డీల్ రేంజ్ ఎంత?



దక్షిణాదిన సూపర్ స్టార్ మహేష్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఉత్తరాదినా ఫాలోయింగ్ ఉన్న ఛరిష్మాటిక్ హీరో అతడు. ఇతర భాషల నుంచి సూపర్ స్టార్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే దేశ వ్యాప్తంగా పబ్లిసిటీ కోసం కార్పోరేట్ కంపెనీలు సూపర్ స్టార్ నే తమ సంస్థలకు ప్రచారకర్తగా నియమించుకోవడానికి అమితాసక్తిని చూపిస్తాయి. ఆ రకంగా మహేష్ దేశంలోనే అత్యధిక బ్రాండ్ ఎండార్స్ మెంట్స్ కి ప్రమోటర్ గా వెలిగిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే మహేష్ బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ తో కలిసి ఓ ప్రముఖ బేవరేజెస్ సంస్థ వాణిజ్య ప్రకటనకు పనిచేసారు. దీంతో ఆ ప్రకటనకు మంచి ఆదరణ లభించింది. తాజాగా సూపర్ స్టార్ మరో బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ తో కలిసి ఓ మౌత్ ఫ్రెష్ ఉత్పత్తి ప్రకటన కోసం పనిచేసారు. ఇప్పటికే ఈ యాడ్ షూట్ పూర్తయింది. దీనికి సంబంధించిన యాడ్ ప్రోమో కూడా ఇన్ స్టాలో వైరల్ అవుతోంది. అందులో మహేష్..టైగర్ ష్రాఫ్ తనదైన గెటప్స్ ఎనర్జీతో ఆకట్టుకుంటున్నారు. మరి ఈ ప్రకటనలో నటించేందుకు మహేష్ ఎన్ని కోట్లు ఛార్జ్ చేసారు? అన్న వివరాలు ఇంకా బయటకు రాలేదు. తెలుగు నటులలో వాణిజ్య ప్రకటనల్లో మహేష్ ది అగ్ర స్థానమనే చెప్పాలి. అగ్రగామి సంస్థలన్ని మహేష్ తోనే తమ ప్రోడక్ట్ ని ప్రచారం చేయించుకోవాలని ముందుకొస్తుంటాయి. అందుకుగాను సదరు సంస్థలు భారీ మొత్తాన్ని చెల్లిస్తుంటాయి. మహేష్ సినిమాల్ని మించి బ్రాండ్ ప్రమోటర్ గానే ఎక్కువగా ఆర్జిస్తున్నారని కొన్ని నివేదికలు సైతం గతంలో వెలువడ్డాయి. మరి అతడి క్రేజ్ ఇప్పుడు మూడింతలు అయింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రకటనల కోసం భారీగానే పారితోషికం పెంచి ఉంటారని భావిస్తున్నారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రస్తుతం మహేష్- పరుశురాం దర్శకత్వంలో సర్కారు వారి పాటలో నటిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది విడుదల కానుంది. ఈ సినిమా తర్వాత త్రివిక్రమ్.. రాజమౌళిలతో వరుసగా సినిమాల చేయనున్నారు. అలాగే అర్జున్ రెడ్డి ఫేం సందీప్ వంగ కూడా లైన్లో ఉన్నారు.

బ్రాండ్ ని బట్టి మహేష్ పారితోషికం..

సెలబ్రిటీలకు కమర్షియల్ యాడ్స్ రెవెన్యూ అదనపు భరోసా అన్న సంగతి తెలిసిందే. సినిమాల్లో అంతో ఇంతో పేరుంటే చాలు వారితో యాడ్ ఏజెన్సీలు.. ప్రముఖ బ్రాండింగ్ కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. భారీ గా డీల్స్ కుదుర్చుకుని పారితోషికాలు అందజేస్తున్నాయి. కమర్షియల్ యాడ్స్ బిజినెస్ లాభసాటిగా వుండటంతో చిన్న హీరోల నుంచి టాప్ రేంజ్ లో వున్న హీరోల వరకు భారీగా డిమాండ్ చేస్తున్నారు. చిన్న హీరోలే ఓ రేంజ్ లో రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుంటే స్టార్ హీరోల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.సూపర్ స్టార్ మహేష్ ప్రకటనల ఆదాయంలో ఎప్పుడూ ముందు వరుసలో వున్నారు. ఈ మధ్య వరుస విజయాల్ని దక్కించుకుంటూ దూసుకుపోతున్న ఆయన కమర్షియల్ యాడ్స్ విషయంలో టాలీవుడ్ హీరోల్లో టాప్ వన్ పొజీషన్ లో వున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బాలీవుడ్ హీరోలతో బ్రాండ్ ల విషయంలో పోటీపడుతున్నారు. సినిమాలతో పాటు కమర్షియల్ యాడ్స్ రూపంలో మహేష్ భారీగానే అందుకుంటున్నారు. కమర్షియల్ యాడ్ కి మహేష్ అందుకుంటున్న పారితోషికం ఎంతో సుమారు రూ. 5 నుంచి 10 కోట్లు ఉంటుందని సమాచారం.థమ్సప్... సంతూర్... బైజూస్... డెన్వర్ వంటి బ్రాండ్ లకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న మహేష్ ఏడాదికి గానూ దాదాపు 5 నుంచి 10 కోట్లు తీసుకుంటున్నట్టు తెలిసింది. ఈ మధ్య ఈ కామర్స్ దిగ్గజం ఫ్లిప్ కార్ట్ కి బ్రాండింగ్ చేస్తున్నారు. దీనికి కూడా మహేష్ భారీగానే డిమాండ్ చేస్తున్నారట. ఇప్పుడు బ్రూవరీస్ కోలా యాడ్లకు అంతకుమించి వసూలు చేస్తున్నారట. స్టార్ గా ఓ వెలుగు వెలుగుతున్నప్పుడే అందినంత దండుకోవాలంటారు. దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవడం ఎలానో మహేష్ నే అడగాలి.

# బిగ్ బాస్ స్టార్ 'మిస్టర్ ప్రెగ్నెంట్'





తెలుగు బిగ్ బాస్ ఇప్పటి వరకు నాలుగు సీజన్ లు ముగిశాయి. ఇప్పటి వరకు ఎంతో మంది బిగ్ బాస్ వల్ల మంచి పేరు దక్కించుకున్నారు. కాని సోహెల్ కు దక్కినంత గుర్తింపు మరెవ్వరికి రాలేదు అనడంలో సందేహం లేదు. ఎంతో మందికి సోషల్ మీడియాలో ప్రేక్షకుల్లో గుర్తింపు దక్కింది. కాని బిగ్ బాస్ వల్ల సోహెల్ మాత్రం హీరోగా స్టార్ గా మారిపోయాడు అనడంలో సందేహం లేదు. మెగాస్టార్ చిరంజీవి మరియు నాగార్జునల ప్రశంసలు దక్కించుకున్న సోహెల్ బ్యాక్ టు బ్యాక్ హీరోగా సినిమాలు కమిట్ అవుతున్నాడు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న సోహెల్ తాజాగా శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వంలో సినిమాను చేసేందుకు సిద్దం అయ్యాడు.సోహెల్ సినిమా అంటేనే సోషల్ మీడియాలో ప్రత్యేక సందడి ఉంటుంది. బిగ్ బాస్ విన్నర్ కాకున్నా కూడా విన్నర్ స్థాయిలో గుర్తింపు దక్కించుకున్న సోహెల్ తాజా సినిమా కు మిస్టర్ ప్రెగ్నెంట్ అంటూ టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ చాలా విభిన్నంగా ఉంది. భలే ఉందే.. కాన్సెప్ట్ ఏమై ఉంటుందో అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగేలా ఈ టైటిల్ ఉంది అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతున్నట్లుగా యూనిట్ సభ్యులు చెబుతున్నారు. సినిమాలో సోహెల్ ప్రెగ్నెంట్ గా కనిపించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. చాలా విభిన్నమైన పాత్ర అతడిది అని పిల్లలు పెద్దలు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా మిస్టర్ ప్రెగ్నెంట్ ఎంటర్ టైన్ చేస్తాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతుంది. ప్రయోగాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమా వినోదాన్ని కావాల్సినంత ఇస్తుంది అనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. మైక్ సినిమా బ్యానర్ లో అన్నపురెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమా సోహెల్ ఎనర్జిటిక్ ఫెర్ఫార్మెన్స్ ను చూపిస్తుందనే నమ్మకం కలుగజేస్తుంది.

# క్రియేటివ్ డైరెక్టర్ పనిలో మాయావి ఫింగరింగ్?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి త్రివిక్రమ్ పై ఉండే నమ్మకం వేరు. ఆయన నేరేషన్ స్కిల్స్ అంటే విపరీతమైన నమ్మకం. ఇద్దరు స్నేహితులు కావడం.. త్రివిక్రమ్ గొప్ప రైటర్ కావడంతో పవన్ అతన్ని ఎక్కువగానే నమ్ముతారు. మరి ఇప్పుడు ఆ కారణంగా పవన్ తో పని చేసే ఇతర దర్శకులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయా? అంటే అవుననే గుసగుస వినిపిస్తుంది. బాలీవుడ్ సినిమా పింక్ చిత్రాన్ని వకీల్ సాబ్ టైటిల్ తో రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి దర్శకత్వం వహించింది వేణు శ్రీరామ్. కానీ కథలో మార్పులు చేర్పులు చేసింది త్రివిక్రమ్ అని ప్రచారం ఉంది. కారణాలు ఏవైనా ఆ సినిమా మంచి సక్సెస్ అయింది.ప్రస్తుతం పవన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నారు. సాగర్ చంద్ర దర్శకత్వంలో మలయాళ సినిమా అయ్యప్పనుం కోషియమ్‌ని భీమ్లా నాయక్ టైటిల్ తో రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విషయంలో త్రివిక్రమ్ దర్శకత్వ పర్యవేక్షకుడిగా డైలాగ్ రైటర్ గా కొనసాగుతున్నారు. వకీల్ సాబ్ విషయంలో పైపైన టచప్ లే కాబట్టి పేరు వేసుకోకపోయినా భీమ్లా నాయక్ కి మాత్రం దర్శకత్వ పర్యవేక్షకుడు కం రైటర్ గా ట్యాగ్ ఉంది. దీంతో పేరుకే సాగర్ చంద్ర వెనుకుండి కథ నడిపించేది అంతా త్రివిక్రమ్ అనే ప్రచారం జోరుగానే సాగుతోంది. సాగర్ చంద్ర ట్యాలెంటెడ్ డైరెక్టర్.. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారు కాబట్టి త్రివిక్రమ్ బ్యాకెండ్ సపోర్ట్ నివ్వడం చెప్పుకోదగ్గదే.తాజాగా మాటల మాంత్రికుడు మరో అడుగు ముందుకేసి ఏకంగా క్రియేటివ్ మేకర్ క్రిష్ స్టోరీలోనూ.. సన్నివేశాల్లోనే ఫింగరించే చేస్తున్నారన్న టాక్ బహిరంగంగానే వినిపిస్తోంది. ప్రస్తుతం పవన్ క్రిష్ దర్శకత్వంలో హరి హర వీరమల్లు అనే పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భారీ పోరాట సన్నివేశాలు ఉన్నాయి. భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా పవన్ క్యారెక్టరైజేషన్ సాగుతుంది. సముద్ర మార్గం ద్వారా చొరడబడిన కంపెనీ ప్రతినిధులుపై దండెత్తే క్రమంలో పీకే పాత్ర బ్రిటీష్ లా ప్రకారం చట్ట విరుద్ధంగానూ సాగుతుంది. అతడిపై బంధిపోటు అన్న ముద్ర వేస్తారు. అయితే ఈ సన్నివేశాల విషయంలో పవన్ అసంతృప్తిగా ఉన్నారని... ఆ కారణంగా కొన్ని మార్పుల బాధ్యతల్ని త్రివిక్రమ్ కి అప్పగించినట్లు టాక్ వినిపిస్తోంది.క్రిష్ ఉన్నది ఉన్నట్లు వాస్తవాలు చూపించే ప్రయత్నం చేస్తారు. ఆయన రియాల్టీ మిస్ అవ్వడానికి ఒప్పుకోరు. ఈ నేపథ్యంలో మరి పవన్ పాత్ర లో నెగిటివ్ యాంగిల్ ని పాజిటివ్ గా మార్చాలని దానికి లాజిక్ వెతకాలని త్రివిక్రమ్ ని దించుతున్నారా? అన్న సందేహం కలుగుతోంది. కారణాలు ఏవైనా! క్రిష్ స్క్రిప్ట్ లో మరో దర్శకుడు వేలు పెట్టడం అంటే క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తేందుకు ఆస్కారం ఇవ్వడమేనన్న గుసగుస వినిపిస్తోంది. ఇప్పటివరకూ స్క్రిప్ట్ విషయంలో క్రిష్ ఎప్పుడూ రాజీ పడింది లేదు. బాలీవుడ్ లో మణికర్ణిక స్క్రిప్ట్ విషయంలో కంగన రనౌత్ ఇలాగే ఫింగరింగ్ చేస్తే ఆ చిత్రాన్ని వదిలేసి బయటకొచ్చేసారు క్రిష్. మరి హరి హర వీరమల్లు విషయంలో త్రివిక్రమ్ పాత్ర ఎంతవరకూ అన్నదానికి కాలమే సమాధానమివ్వాలి. క్రిష్ అంగీకారంతోనే మాయావి బరిలో దిగితే ఆ ఇద్దరి మధ్యా అండర్ స్టాండింగ్ గా పరిగణించాలి.

## రవితేజ- శ్రీకాంత్ తర్వాత స్వయంకృషితో ఎదిగిన హీరో



నేచురల్ స్టార్ నాని ఎలాంటి సినీ నేపథ్యం లేకుండానే పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అసిస్టెంట్ డైరెక్టర్ గా మొదలై.. ఇంతింతై వంటుడింతై అన్న చందంగా ఎదిగారు. చిన్న హీరోగా మొదలైన ఆయన ప్రయాణం నేడు స్టార్ హీరోగా కొనసాగుతోంది. టాలీవుడ్ టాప్ యంగ్ హీరోలలో నాని ఒకరు. మెగాస్టార్ చిరంజీవి...మాస్ రాజా రవితేజ.. హీరో శ్రీకాంత్ తర్వాత స్వయంకృషితో ఎదిగిన హీరోగా పేరు ప్రఖ్యాతలు సంపాదించింది నాని ఒక్కడే. సాక్షాత్తు మెగాస్టార్ నాని ఎదుగుదల సినీ ప్రవేశం గురించి ఓ సందర్భంలో మాట్లాడి న వైనం స్ఫూర్తి నింపింది. ఓ వైపు నటవారసులు రాజ్యమేలుతోన్న సామ్రాజ్యంలో నాని కూడా వరుస విజయాలతో సత్తా చాటుతూ ఒడిదుడుకులను అధిగమించి అందరిలో నేను ఒకడిని అంటూ ఓ ఐడెంటీని కాంపిటీషన్ నడుమ దక్కించుకున్నారు. నేడు టాలీవుడ్ చరిత్రలో తనకంటూ ఓ పేజీని రాసిపెట్టారు. ఆయన పరిశ్రమకి వచ్చి నేటికి 13 ఏళ్లు పూర్తయింది. నేచురల్ స్టార్ నటించిన తొలి చిత్రం అష్టాచెమ్మా విడుదలై 13 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా నాని జర్నీపై ప్రత్యేక కథనం...నాని తొలుత దర్శకుడు కాకముందు పలు సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసారు. ఆ తర్వాత సీనియర్ దర్శకులు బాపు వద్ద ఓ సినిమాకు అసిస్టెంట్ గా పనిచేసారు. ఆ క్రమంలోనే నాని దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ కళ్లలో పడ్డారు. నాని-అవసరాల శ్రీనివాస్ హీరోగా అష్టాచెమ్మా సినిమా తెరకెక్కించారు. పరిమిత బడ్జెట్ లో కంటెంట్ బేస్ట్ గా తెరకెక్కిన ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. ఆ సక్సెస్ నాని కెరీర్ కి పూలబాట వేసింది. ఆ వెంటనే రైడ్ స్నేహితుడా భీమిలి కబడ్డి జట్టు లాంటి చిత్రాలు బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ ని అందించాయి. దీంతో నాని కెరీర్ వెనక్కి తిరిగి చూడాల్సిన పనిలేకుండా సాగిపోయింది.పిల్ల జమీందర్ సక్సెస్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి నాని తో ఈగ లాంటి టెక్నికల్ నేపథ్యమున్న సినిమా తెరకెక్కించి నాని క్రేజ్ ని రెట్టింపు చేసారు. తెలుగు.. తమిళ్ లో ఆ సినిమా మంచి సక్సెస్ ని అందుకుంది. దీంతో నాని కి జాతీయ..అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు దక్కింది. అటుపై కొన్ని పరాజయాలు ఎదుర్కున్నా భలే భలే మగడివోయ్ %నేను లోకల్.. నిన్నుకోరి..మిడిల్ క్లాస్ అబ్బాయ్ .జెర్సీ లాంటి విజయాలు నాని పుంజుకునేలా చేసాయి.అ సినిమాతో నిర్మాతగా అడుగు పెట్టారు. నవతరం ప్రతిభను వెలికితీసే ప్రయత్నంగా ప్రొడక్షన్ లోకి దిగారు. కానీ యాక్టివ్ గా సినిమాలు నిర్మించలేదు. కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా సీరియస్ గా ప్రయత్నాలైతే చేయలేదు. ప్రస్తుతం నాని నటించిన టక్ జగదీష్ చిత్రం ఓటీటీ రిలీజ్ కి రెడీగా ఉంది. అలాగే శ్యాంసింఘరాయ్ అంటే సుందరానికి అనే రెండు చిత్రాలు చేతిలో ఉన్నాయి. మొత్తంగా నాని 13 ఏళ్ల ప్రస్థానంలో 40 సినిమాలకు పైనే చేసారు. నాని ఇంత పెద్ద స్థాయికి ఎదగడానికి అతడి మాట కారితనం కమ్యూనికేషన్ విధానం పక్కింటి కుర్రాడిగా తనని తాను ఎలివేట్ చేసుకునే తత్వం ఒదిగి ఉండే స్వభావం ఇలా చెప్పుకుంటూ వెళితే అతడిలో ఎన్నో గొప్ప క్వాలిటీస్ ని గమనించవచ్చు. నాని తర్వాత మళ్లీ అలాంటి వైబ్రేంట్ క్వాలిటీస్ తో నిఖిల్ - విజయ్ దేవరకొండ వంటి హీరోలు కెరీర్ పరంగా దూసుకెళుతున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com